నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
నల్లగొండ
1
శనివారం ఫిబ్రవరి 01, 2025 www.navatelangana.com

జూలకంటి పరామర్శ



నవతెలంగాణ వేములపల్లి

సీపీఐ(ఎం) మండల కమిటీ సభ్యులు కోడి రెక్క వెంకన్నను మాజీ ఎమ్మెల్యే జూలకంటి రంగారెడ్డి శుక్రవారం శెట్టిపాలెం గ్రామంలో కలిసి పరామర్శించారు. గ్రామ శాఖ కార్యదర్శి, మండల కమిటీ సభ్యులు కోడి రెక్క వెంకన్న ఇటీవల అనారోగ్యానికి గురయ్యాడు. హాస్పిటల్లో చికిత్స పొంది ఇంటి చేరుకున్న వెంకన్న యోగక్షేమలు అడిగి తెలుసుకున్నారు. ఆయన వెంట జిల్లా కమిటీ సభ్యులు వీరేపల్లి వెంకటేశ్వర్లు, రవి నాయక్, మండల కార్యదర్శి పాదూరి శశిధర్ రెడ్డి ,మాజీ వైస్ ఎంపీపీ పాదూరి గోవర్ధన ఉన్నారు.

సోలార్ ప్లాంటుకు స్థల పరిశీలన

నవతెలంగాణ- చండూరు



మండలంలోని మహిళ సంఘ బంధాల ద్వారా ఏర్పాటు చేసే సోలార్ ప్లాంట్లకు అవసరమైన ప్రభుత్వ స్థలాన్ని శుక్రవారం నల్లగొండ డీఆర్డీఓ శేఖర్‌రెడ్డి రెడ్కో జిల్లా మేనేజర్ పాండురంగారావు తో కలిసి పుల్లెంల, కస్తాల గ్రామాల్లో పరిశీలించారు. ఆయన వెంట రెవెన్యూ అధికారులు మురళీకష్ణ, శేఖర్, ఆస్ఐలు, ఎపిఓ పుల్లయ్య,మహిళ సంఘాల ప్రతినిధులు తదితరులు ఉన్నారు.

సాధారణ ప్రసవాలను పెంచాలి

- జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి

నవతెలంగాణ -కేతపల్లి



ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో సాధారణ ప్రసవాల సంఖ్యను పెంచాలని జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి అన్నారు. శుక్రవారం మండలకేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని కలెక్టర్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. డాక్టర్లు, సిబ్బంది పనితీరు బాగుందని అభినందించారు. డాక్టర్లు, వైద్య సిబ్బంది అటెండెన్స్ రిజిస్టర్ ను తనిఖీ చేశారు.సిబ్బంది అందరూ సకాలంలో ఆసుపత్రికి రావాలని సూచించారు. ఆస్పత్రి ద్వారా నిర్వహిస్తున్న వైద్య సేవలపై మెడికల్ ఆఫీసర్ డాక్టర్ అర్చనతో ఆరా తీశారు. సాధారణ డెలివరీలు, మాతా, శిశు సంరక్షణ తదితర అన్ని అంశాల పట్ల ఆమె సంతృప్తి వ్యక్తం చేస్తూ బాగా పనిచేస్తుండటం పట్ల వైద్యులు ,సిబ్బందిని అభినందించారు. ఆరోగ్య కేంద్రానికి అవసరమైన లేబర్ రూమ్ ను మరింత పటిష్టపరిచేందుకు చర్యలు తీసుకుంటామని, డ్రైనేజీ సమస్యను పరిష్కరిస్తామని అన్నారు. ప్రాథమిక వైద్య ఆరోగ్య కేంద్రానికి వచ్చే రహదారి వెంట లైట్లు ఏర్పాటు చేసేందుకు తక్షణమే ఆదేశాలు జారీ చేశారు. ప్రసవాలకు సంబంధించి ఈ డి డి రిజిస్టర్ ను క్రమం తప్పకుండా నిర్వహించాలన్నారు. హై రిస్క్ కేసులు, కవలలు ,ఇతర రిస్క్ ఎక్కువగా ఉన్న కేసులను మాత్రమే ఏరియాస్పత్రులు, నల్గొండ జిల్లా ఆస్పత్రికి పంపించాలని, తక్కిన వాటికి ఇక్కడే వైద్యం చేసే విధంగా చూడాలని సూచించారు. గర్భిణీ స్త్రీలు మంచి పౌష్టికాహారం తీసుకుని ఆరోగ్యంగా ఉండేలా అలాగే పుట్టబోయే పిల్లలు ఆరోగ్యంగా పుట్టేందుకు సలహాలు, సూచనలు ఇవ్వాలని సూచించారు. అనంతరం కలెక్టర్ మండలంలోని అంగన్వాడీ కేంద్రాన్ని తనిఖీ చేసి పిల్లలకి అందిస్తున్న పౌష్టికాహారం, ఇతర బరువు తూచే యంత్రాలు, పిల్లల వివరాలు అన్నింటిని అడిగి తెలుసుకున్నారు.ఈ సందర్భంగా ఆమె చిన్న పిల్లలకు చాక్లెట్లను పంపిణీ చేశారు.

అనంతరం జిల్లా కలెక్టర్ మండల కేంద్రంలోని జిల్లా పరిషత్తు ఉన్నత పాఠశాలలో ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికలకు ఏర్పాటు చేయనున్న పోలింగ్ కేంద్రాన్ని తనిఖీ చేశారు. ఈ సందర్భంగా అక్కడే విద్యార్థులతో ముఖాముఖి మాట్లాడి వారి విద్యా సామర్థ్యాలను అడిగి తెలుసుకున్నారు.ఈ కార్యక్రమంలో ప్రాథమిక వైద్య ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి డాక్టర్ అర్చన, డాక్టర్ దివ్య, తహసిల్దార్ మధుసూదన్, ఎంపీడీవో బి శ్రీనివాసరావు వైద్య సిబ్బంది వివిధ ప్రభుత్వ శాఖల అధికారులు పాల్గొన్నారు.

అర్హత కలిగిన జర్నలిస్టులందరికీ
ఇండ్ల స్థలాలు ఇస్తాం

- మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి

నవతెలంగాణ -క్లాక్ టవర్



అర్హత కలిగిన జర్నలిస్టులందరికీ ఇండ్ల స్థలాలు ఇచ్చేందుకు చర్యలు తీసుకోవడం జరుగుతుందని రాష్ట్ర రోడ్లు భవనాలశాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి అన్నారు. గణతంత్ర వేడుకలను పురస్కరించుకొని పట్టణ ప్రెస్ క్లబ్ ఆధ్వర్యంలో నిర్వహించిన క్రీడా ఫోటోలు క్రీడా పోటీల్లో గెలుపొందిన జర్నలిస్టులకు శుక్రవారం టీఎన్‌జీవో భవనంలో బహుమతుల ప్రదానోత్సవ కార్యక్రమం నిర్వహించారు. జర్నలిస్టులకు బహుమతులు ప్రదానం చేయడంతో పాటు, అర్హులైన జర్నలిస్టులకు ఐకాన్ ఆస్పత్రి సౌజన్యంతో 50 శాతం రాయితీతో కూడిన హెల్త్ కార్డులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఐకాన్ ఆస్పత్రి సౌజన్యంతో 50శాతం రాయితో కూడిన ఉచిత వైద్య సేవలను అందించడం అభినందనీయమన్నారు. నల్లగొండ పట్టణంలో అర్హత కలిగిన జర్నలిస్టులకు గతంలో దివంగత ముఖ్యమంత్రి వైయస్ రాజశేఖర్ రెడ్డి హయాంలోనే పట్టాలు ఇవ్వడం జరిగిందన్నారు. కాని సుప్రీంకోర్టు నిర్ణయం మేరకు పట్టాల పంపిణీ ఆలస్యం జరుగుతుందన్నారు. ఇప్పటికే పట్టణంలో పేదలందరికీ ఇండ్లను ఇచ్చే కార్యక్రమం కొనసాగుతుందని, పేద విలేకరులందరికి కూడా అందులో అవకాశం కల్పిస్తామన్నారు. ప్రతీక్ ఫౌండేషన్ ద్వారా పేద విద్యార్థులకు ఉచిత విద్యను అందిస్తున్నామన్నారు. ఐఐటి, ఎంబీబీఎస్ వంటి వాటిల్లో ప్రతిభ చాటిన పేద విద్యార్థులకు పూర్తి సహాయ సహకారాలు అందిస్తున్నామన్నారు. దేశంలో ఎక్కడైనా ప్రతిభ కనబర్చిన వారికి ప్రతి ఫౌండేషన్ ఎల్లవేళలా అండగా ఉంటుందన్నారు. నల్లగొండ పట్టణాభివృద్ధికి అభివృద్ధి కార్యక్రమాలు చేపడుతున్నామన్నారు. ముఖ్యంగా ఫూట్ రోడ్ నిర్మాణంతోపాటు కోట్ల రూపాయల వ్యయంతో అనేక కార్యక్రమాలు చేపట్టామన్నారు. జర్నలిస్ట్ సంక్షేమం కోసం ఎల్లవేళలా కృషి చేస్తామన్నారు ఈ కార్యక్రమంలో సీనియర్ జర్నలిస్టులు కోటగిరి దైవాదినం, ఏచూరి భాస్కర్ , పహీముద్దీన్, గుండె గోని జయశంకర్, ప్రెస్ క్లబ్ అధ్యక్షులు పులి మామిడి మహేందర్ రెడ్డి గాదె రమేష్ , కోశాధికారి దండంపల్లి రవికుమార్ తదితరు లు పాల్గొన్నారు .



గట్టుప్పల్ మండలంలో 8 ఎంపీటీసీలు ఏర్పాటు చేయాలి

- సీపీఐ(ఎం) మండల కార్యదర్శి వర్గ సభ్యులు బండ శ్రీశైలం

నవతెలంగాణ- చండూరు

నూతనంగా ఏర్పడిన గట్టుపల్ మండల కేంద్రంలో అధికారులు ఐదు ఎంపీటీసీలు అని నోటీస్ పెట్టడం జరిగిందని జనాభా ప్రతిపాదిక ప్రకారం 8 ఎంపీటీసీ స్థానాలు ఏర్పాటు చేయాలని సీపీఐ(ఎం) జిల్లాకార్యదర్శివర్గ సభ్యులు బండ శ్రీశైలం ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. శుక్రవారం పార్టీ నాయకులతో కలిసి ఇన్‌చార్జ్ ఎంపీడీవో మాధవరెడ్డికి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గట్టుప్పల్ మండల కేంద్రంలో మూడు ఎంపీటీసీ స్థానాలు, కమ్మ గూడెం, శేరిగూడెం కలిపి , వెల్మకన్నె , తేరట్‌పల్లి, నామాపురం అంతపేట, గ్రామాలలో ఒకటి చొప్పున ఏర్పాటు చేయాలన్నారు. దీంతో ప్రజలకు సౌకర్యంగా ఉంటుందన్నారు. ఈ కార్యక్రమంలో ఆ పార్టీమండల కార్యదర్శి కర్నాటి మల్లేశం, చాపల మారయ్య, కర్నాటి సుధాకర్, కక్కునూరు నగేష్ , వల్లూరి శ్రీశైలం, కర్నాటి యాదయ్య పెద్దగాని నరసింహ, ముసుకు బుచ్చిరెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

పీహెచ్‌సీల్లో మెరుగైన వైద్య సేవలందించాలి

- డీఎంఅండ్ హెచ్ ఓ పుట్ల శ్రీనివాస్

నవ తెలంగాణ- నాగార్జున సాగర్



ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలలో మెరుగైన వైద్య సేవలు అందించాలని నల్లగొండ జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి పుట్ల శ్రీనివాస్ అన్నారు. శుక్రవారం అనుముల మండలం హాలియా ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని సందర్శించి పరిశీలించారు. రెండు రోజుల క్రితం జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి హాలియా ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని సందర్శించి సిబ్బంది పనితీరుపై ,ఆస్పత్రి నిర్వహణపై పై అసంతృప్తి వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు ఆయన సందర్శించి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి, ఆసుపత్రి సిబ్బంది, ఉప కేంద్రాల సిబ్బందితో సమీక్ష సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలోని ఉప కేంద్రాల ఫీల్డ్ సిబ్బంది పనితీరును ,ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో అందుతున్న వైద్య సేవలను ఎప్పటికప్పుడు పర్యవేక్షిస్తూ బాధ్యత వహించాలని వైద్యాధికారి డాక్టర్ రామకృష్ణను హెచ్చరించారు. ఆస్పత్రి సిబ్బంది తప్పనిసరిగా సమయపాలన పాటించాలని, ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో కాన్పుల సంఖ్యను మెరుగుపరచాలని సూచించారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ డిఎం అండ్ హెచ్ ఓ లు గీతావాణి, కేశ రవి, కళ్యాణ చక్రవర్తి ,వేణుగోపాల్ రెడ్డి, హాలియా ప్రాథమిక కేంద్రం వైద్యాధికారి రామకృష్ణ, సి హెచ్ ఓ తావు నాయక్ , పిహెచ్ఎన్ లూర్థు మేరీ సూపర్వైజర్ వెంకటేశ్వర్లు, భవిత, సీనియర్ అసిస్టెంట్ మహమ్మద్, సిబ్బంది సైదులు, దయాసాగర్, జావేద్ , ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలోని సబ్ సెంటర్ల ఫీల్డ్ సిబ్బంది, ఆశావర్కర్లు పాల్గొన్నారు.

మిల్లు నిర్మాణాన్ని అడ్డుకున్న గ్రామస్తులు

నవతెలంగాణ-మిర్యాలగూడ రూరల్



ప్రజలకు ఇబ్బందులు కలిగే విధంగా చేపడుతున్న రైస్ మిల్లు నిర్మాణాన్ని నిలిపివేయాలని శుక్రవారం గ్రామస్తులు గ్రామసభలో తీర్మానించారు. మండలంలోని ఉట్లపల్లి గ్రామ పరిధిలో ప్రజల, గ్రామపంచాయతీ లేకుండా నిర్మాణంచేపడుతున్న మోడ్రన్ టెక్నాలజీతో పంట పొలాలకు ప్రజలకు విఘాతం కలిగేలా కాలుష్య కారకంగా మిల్లు ఏర్పాటు చేపట్టడంతో భవిష్యత్తులో అనేక రకాలుగా ప్రజలు ఇబ్బందులకు గురయ్యే అవకాశం ఉందని గ్రామస్తులు ఆరోపించారు. గ్రామ ప్రజల మధ్య, నాయకుల మధ్య కొట్లాటలు జరిగేలా మిల్లు యాజమాన్యం వ్యవహరిస్తూ ఆర్థికంగా అన్ని వర్గాల నాయకులకు డబ్బులు పంపిణీ చేశారని ఆరోపణలు రావడంతో గ్రామసభ ఏర్పాటు చేశారు. దీంతో మిల్లు నిర్మాణం పంట పొలాలకు, గ్రామానికి ఇబ్బందులు కలిగేలా ఉందని పేర్కొంటూ నిర్మాణం నిలిపివేయాలని డిమాండ్ చేస్తూ సభలో తీర్మాణం చేశారు. గ్రామస్తుల, కాలుష్య నియంత్రణ అధికారుల సమక్షంలో నిజనిర్ధారణ చేసిన తదుపరి మిల్లు నిర్మాణం చేపట్టాలని ప్రజలు డిమాండ్ చేశారు. కార్యక్రమంలో మాజీ సర్పంచ్ తక్కెళ్లపల్లి శ్రీనివాస్, నాయకులు కొణకంచి చంద్రశేఖర్, అడ్వకేట్ మన్నెం మనోహర్‌రెడ్డి, తూడి రమణరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

ప్రజలకు సేవలందిస్తే సమాజంలో ప్రత్యేక గుర్తింపు

- ఎస్పీశరత్ చంద్ర పవార్
- ఉద్యోగ విరమణ పొందిన ఎస్సైకి సన్మానం

నవ తెలంగాణ ఎనల్లగొండ ప్రాంతీయ ప్రతినిధి



ఉద్యోగరీత్యా ప్రజలకు సేవలను మించినప్పుడు సమాజంలో ప్రతి అధికారికి ప్రత్యేక గుర్తింపు ఉంటుందని జిల్లా ఎస్పీ శరత్ చంద్ర పవార్ పేర్కొన్నారు. జిల్లా పోలీస్ శాఖలో ఎస్సైగా పనిచేస్తున్న సి.హెచ్ వెంకటయ్య పదవి విరమణ పొందుతున్న సందర్భంగా శుక్రవారం జిల్లా పోలీస్ కార్యాలయంలో ఘనంగా సత్కరించి వారు పోలీసు శాఖకు అందించిన సేవలను కొనియాడారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ పోలీస్ శాఖ లో 41 సంవత్సరాల పాటు సేవలందిస్తూ పదవి విరమణ పొందడం అభినందనీయమన్నారు. ప్రతి ఉద్యోగికి పదవి విరమణ అనేది సహజం అని పదవి విరమణ అనంతరం ఆయురారోగ్యాలతో సుఖంగా ఉండాలని అన్నారు. అనంతరం వారికీ అందవలసిన ఆర్థిక సదుపాయాలను అందజేశారు. ఈ కార్యక్రమంలో పోలీస్ అధికారుల సంఘం అధ్యక్షుడు జయరాజు, సోమయ్య, సిబ్బంది పాల్గొన్నారు.

15 లోపు శ్రీనిధి బకాయిలను వందశాతం రికవరీ చేయాలి

నవతెలంగాణ-మిర్యాలగూడ



ఈనెల 15 లోపు పెండింగ్లో ఉన్న శ్రీనిధి బకాయిలను 100 శాతం రికవరీ చేయాలని మున్సిపల్ కమిషనర్ ఎండి యూసుఫ్ అన్నారు శుక్రవారం నాయన మున్సిపల్ కార్యాలయంలో మెప్మా ఎస్ ఐ ఎఫ్ రిసోర్స్ పర్సన్ లతో సమావేశం నిర్వహించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ శ్రీనిధి 100 శాతం రికవరీ చేయాలని లేనట్లయితే చర్యలు తీసుకోవడం జరుగుతుందని అన్నారు అదేవిధంగా కొత్త సంఘాలను బాగా ఏర్పాటు చేయాలని సూచించారు మిర్యాలగూడ మున్సిపాలిటీ రికవారి 59 శాతం ఉందని దాన్ని 100 శాతం తీసుకురావాలని అన్నారు సమావేశంలో టిఎంసి బక్కయ్య సి.ఓలు శ్రీనిధి మేనేజర్ సుధాకర్ మల్లేశ్వరి మెప్మా ఆర్పీలు తదితరులు పాల్గొన్నారు.

నామాపురం ఎంపీటీసీ పరిధి కొనసాగించాలని వినతి



నవతెలంగాణ-మర్రిగూడ

మర్రిగూడ మండలంలో ఉన్న నామాపురం ఎంపీటీసీ స్థానాన్ని నూతనంగా ఏర్పడిన గట్టుప్పల్ మండల ఎంపీటీసీ స్థానాల పరిధిలో చేర్చకుండా మర్రిగూడ మండల ఎంపీటీసీ స్థానాల పరిధిలోనే కొనసాగించాలని కోరుతూ శుక్రవారం నామాపురం మాజీ ఎంపీటీసీ ఊరు పక్క సరిత నగేష్ ఆధ్వర్యంలో గట్టుపల్ ఎంపీడీవోకు వినతి పత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ మండల అధ్యక్షులు తోటకూరి శంకర్,సింగారం భాస్కర్, బీమనపల్లి నర్సింహ,శ్రీను,బిక్షం,సైదులు,తదితరులు పాల్గొన్నారు.



టీఆర్ ఫౌండేషన్ చైర్మెన్ జన్మదిన వేడుకలు

నవ తెలంగాణ - చండూరు

మండలంలోని పుల్లెంల గ్రామానికి చెందిన మాజీ సర్పంచ్ బొబ్బల సంధ్యారాణి -మురళి మనోహర్ రెడ్డిల కుమారుడు బొబ్బల వెంకట్ రామ్ రెడ్డి జన్మదిన సందర్భంగా ఆయన అభిమానులు దర్వేశిపురంలో శ్రీ రేణుక ఎల్లమ్మ దేవస్థానంలో ప్రత్యేక పూజలు నిర్వహించి,నల్గొండ పట్టణంలోని ప్రభుత్వ ఆసుపత్రిలో లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో అల్పాహారం అందజేశారు. మండల కేంద్రంలో టీఆర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన జన్మదిన వేడుకల్లో ఆయన కేక్ కట్ చేశారు. ఫాలోవర్స్ సహకారంతో అందించిన 2 పాటలను వారి చేతుల మీదగా విడుదల చేశారు. చౌటుప్పల్ మున్సిపాలిటీ పరిధిలోని వారి మిత్రుల సహకారంతో అమ్మ నాన్న అనాధ ఆశ్రమములో సుమారు 600మంది అభాగ్యులకు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. చెరువుగట్టులోని ఆయున్ష్ భార్గవ్ సేవా ట్రస్ట్ ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా బొబ్బల వెంకట్ రామ్ రెడ్డి మాట్లాడుతూ తనపైన ఇంత అభిమానంతో ఇంత ఘనంగా జన్మదిన వేడుకలు నిర్వహించినందుకు ధన్యవాదాలు తెలిపారు. ఏ రాజకీయాలతో, పదవులతో సంబంధం లేదు పుట్టిన నేలకు సేవ చేయడమే తన లక్ష్యమని తెలిపారు. ఈ కార్యక్రమంలో వరకాంతం రాజేష్ రెడ్డి, గోపిడి నర్సిరెడ్డి, బొడ్డు సతీష్, నకిరేకంటి లింగస్వామి,పిన్నింటి వెంకట్ రెడ్డి, భూతరాజు శ్రీహరి, పిన్నింటి నరేందర్ రెడ్డి,ఇరిగి రామకృష్ణ,పెసర్ల హరీష్, ఉయ్యాలా సత్యనారాయణ, ముక్కముల రాజు, గుండెబోయిన దిలీప్, ముక్కముల సైదులు, ఇరిగి శివ, పోలె సురేష్, పాలకూరి దశరథ పాల్గొన్నారు.

నేడు ఇందిరా పార్కు వద్ద ప్రయివేటు డిగ్రీ యాజమాన్యాల నిరసన ర్యాలీ

నవతెలంగాణ-మిర్యాలగూడ

ప్రభుత్వం పెండింగ్లో ఉన్న ఫీజు బకాయిలను విడుదల చేయడంలో నిర్లక్ష్యం వహించడాన్ని నిరసిస్తూ ఈనెల ఒకటిన హైదరాబాదులోని ఇందిరాపార్క్ వద్ద నిర్వహించే ప్రయివేటు డిగ్రీ కళాశాలల యాజమాన్యాల నిరసన ర్యాలీని విజయవంతం చేయాలని టీపీడీఎంఏ అధ్యక్షుడు సూర్యనారాయణ రెడ్డి శుక్రవారం ఒక ప్రకటనలో కోరారు. గతంలో ప్రభుత్వం ఇచ్చిన హామీ మేరకు కళాశాల బంధ్‌ను ఉపసంహరించుకున్నామని, ప్రభుత్వం ఫీజు బకాయిలను కేవలం 25 శాతం యాజమాన్యాలకే చెల్లించి 75శాతం యాజమాన్యాలకు చెల్లించకుండా కాలయాపన చేయడం సరికాదని పేర్కొన్నారు ఫీజురీయింబర్స్‌మెంట్ చెల్లించకపోవడంతో ఇటు విద్యార్థులు, అటు ప్రైవేట్ కళాశాల యాజమాన్యాలు ఇబ్బందులకు గురవుతున్నారని పేర్కొన్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి పెండింగ్లో ఉన్న ఫీజు బకాయిలను విడుదల చేయాలని కోరారు. ప్రకటన విడుదల చేసిన వారిలో యాద రామకృష్ణ శ్రీధర్ రావు శంకర్ ఉన్నారు.

ఎమ్మెల్యే పరామర్శ

నవతెలంగాణ- కేతపల్లి

కేతేపల్లి మండల కేంద్రానికి చెందిన కాంగ్రెస్ పార్టీ నాయకులు మట్టి సల్మాన్ కుమార్తె ఇటీవలే రోడ్డు ప్రమాదానికి గురి కావడంతో తాను నకరికల్లు ఎమ్మెల్యే వేముల వీరేశం శుక్రవారం పరామర్శించారు. పరామర్శించి ప్రస్తుత ఆరోగ్య వివరాలను అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో నగరికల్ మార్కెటింగ్ చైర్మన్ గుత్తా మంజుల కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు కంపసాట శ్రీనివాస్ యాదవ్ మాజీ ఎంపీటీసీ సభ్యులు బొజ్జ సుందర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు ఉన్నారు.

హామీల అమలు కోసం పోరాటాలు

- గ్రామ సమస్యల మీద పోరాటాలకు అధికారులు, పాలకులు స్పందించాలి
- డీవైఎఫ్ఐ జిల్లా కార్యదర్శి మల్లం మహేశ్

నవతెలంగాణ -మునుగోడు



అధికారంలోకి వచ్చేందుకు ప్రభుత్వాలు ఇచ్చిన ప్రతి హామీనీ నెరవేర్చేంత వరకు డీవైఎఫ్ఐ సమరశీల పోరాటాలు నిర్వహిస్తామని ఆ సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి మల్లం మహేశ్అన్నారు. గ్రామంలో నెలకొన్న సమస్యలతోపాటు ఇచ్చిన హామీలను అమలు చేయాలని డిమాండ్ చేస్తూ మండలంలోని కల్వకుంట్ల గ్రామంలోడీవైఎఫ్ఐ, ప్రజా సంఘాల ఆధ్వర్యంలో చేపట్టిన నిరవధిక నిరాహార దీక్ష రెండవ రోజు ఆయన హాజరై మాట్లాడుతూ గ్రామ ప్రజలు అధికారులను, పాలకులను తమ ఆస్తులను అడగడం లేదని ,వారి డిమాండ్లు గొంతెమ్మ కోరికలు కావని, వారి గ్రామానికి రాజ్యాంగబద్ధంగా ఏవైతే హక్కులు ఉన్నాయో వాటిని మాత్రమే వాళ్ళు అడుగుతున్నారని అన్నారు. అధికారులు , పాలకులు వీరి పోరాటాలకు స్పందించకపోవడం చాలా దురదృష్టకరమని అన్నారు. రెండు రోజులుగా నిరాహార దీక్షలు చేస్తున్నా స్థానిక ప్రజా ప్రతినిధులు , అధికారులు పట్టించుకోవడంలేదన్నారు. ప్రాథమిక పాఠశాల ప్రహరీ గోడ లేకపోవడంతోటి విద్యార్థులు తరచూ రోడ్ల మీదికి రావడం ,మూగజీవాలు పాఠశాల ఆవరణలో నిత్యం సంచరించడం తద్వారా వాతావరణం కలుషితమై విద్యార్థులు అస్వస్థతకు గురవడం లాంటి సమస్యలు ఎదురవుతున్నాయన్నారు. ఈ సమస్య పైన అధికారులు స్పందించి పరిష్కారం దిశగా అడుగులు వేయాలని సూచించారు. ఇప్పటికైనా అధికారులు పాలకులు స్పందించి సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేశారు.అనంతరం దీక్ష చేస్తున్న డీవైఎఫ్ఐ, ప్రజా సంఘాల నాయకులకు నిమ్మరసం ఇచ్చి దీక్షను విరమింపజేశారు. ఈ కార్యక్రమంలో సీఐటీయూ మండల కన్వీనర్ వరికుప్పల ముత్యాలు, డీవైఎఫ్ఐ జిల్లా సహాయక కార్యదర్శి కట్ట లింగస్వామి, ప్రజాసంఘాల నాయకులు నారగోని నరసింహ, బొందు అంజయ్య, కట్ట మారయ్య, పగిళ్ల మధు, బొందు సుందరయ్య, పగిళ్ల అంజయ్య, పగిళ్ల యాదయ్య,డివైఎఫ్ఐ మండల నాయకులు కట్ట ఆంజనేయులు, పగిళ్ల సాయి తేజ, బొందు నవీన్ తదితరులు పాల్గొన్నారు.

అధికారులు సమన్వయంతో పనిచేయాలి

నవతెలంగాణ -పెద్దవూర



వేసవిలో తాగునీటి సమస్యలు తలెత్తకుండా పంచాయతీ రాజ్, ఆర్ డబ్ల్యూ ఎస్ అధికారులు సమన్వయం తో పని చేయాలని జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి తెలిపారు.శుక్రవారం నిర్వహించిన వీడియో కాన్ఫరెన్స్ ను మండల కేంద్రం లో పంచాయతీ రాజ్ శాఖఅధికారులు, ఆర్ డబ్ల్యూ ఎస్ అధికారులు వీక్షించారు.వేసవిలో తాగునీటి సమస్యలు తలెత్తకుండా ముందస్తు చర్యలు చేపట్టాలని కోరారు.అధికారులే గ్రామ పంచాయతీ ప్రత్యేక అధికారులుగా ఉండడంతో బాధ్యత చాలా ఉందని అన్నారు.వచ్చే 3 నెలలు అత్యంత కీలకమైనవని బాధ్యత అంతా పంచాయతీ రాజ్, ఆర్డబ్ల్యూఎస్ ఈ రెండు శాఖలపై ఉందన్నారు. ఏఈలు ప్రతిరోజూ క్షేత్ర స్థాయిలో ఉండాలని, డీఈలు సంబంధిత మండలంలో ఉండాలని తెలిపారు. నీటిపారుదల శాఖ అధికారులు నిత్యం ఆర్డబ్ల్యూఎస్, పంచాయతీరాజ్ అధికారులతో టచ్ లో ఉండాలన్నారు. తాగునీటి సమస్య తలెత్తకుండా అన్ని ముందస్తు చర్యలతో అధికారులు సిద్ధంగా ఉండాలని కలెక్టర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపిడీఓ సుధీర్ కుమార్, ఆర్ డబ్ల్యూ ఎస్ ఏఈ దీక్షిత్ కుమార్,కార్యదర్శులు తదితరులు ఉన్నారు.

ప్రజావాణి కార్యక్రమం రద్దు

నవ తెలంగాణ-నల్లగొండ ప్రాంతీయ ప్రతినిధి

వరంగల్- ఖమ్మం- నల్గొండ ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికల కోడ్ అమలులో ఉన్నందున ఎన్నికలు పూర్తయ్యే వరకు ప్రజావాణి కార్యక్రమం రద్దు- జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి వరంగల్- ఖమ్మం- నల్గొండ ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికల ప్రవర్తన నియమావళి అమలులో ఉన్న నేపథ్యంలో ఈనెల 3 న నిర్వహించే ప్రజావాణి కార్యక్రమం రద్దు చేయడంతో పాటు , ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికల పూర్తయ్యే వరకు ప్రజావాణి కార్యక్రమం నిర్వహించడం జరగదని జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి నేడు ఒక ప్రకటనలో తెలిపారు. జిల్లాలోని ప్రజలందరూ ఈ విషయాన్ని గమనించి సోమవారం నిర్వహించే ప్రజావాణి కార్యక్రమానికి ఫిర్యాదులు సమర్పించే నిమిత్తం నల్గొండ జిల్లా కేంద్రానికి రావద్దని ఆమె విజ్ఞప్తి చేశారు. ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికలు పూర్తయిన తర్వాత యధావిధిగా ప్రజావాణి కార్యక్రమాన్ని నిర్వహించడం జరుగుతుందని ఆమె వెల్లడించారు.

నిత్యావసరాలు పంపిణీ

నవ తెలంగాణ -నకిరేకల్

పని చేసుకుంటూ జీవనం కొనసాగిస్తున్న మెదక్ జిల్లా తిమ్మాపూర్ గ్రామానికి చెందిన జైపాల్ కు పక్షవాతం వచ్చి మంచానికే పరిమితం కావడంతో ఇద్దరు పిల్లలతో ఆ కుటుంబానికి పూట గడవడం కష్టంగా మారింది. విషయం తెలుసుకున్న నకిరేకల్ పట్టణానికి చెందిన లిటిల్ సోల్జర్ ఫౌండేషన్ సభ్యులు 2 నెలలకు సరిపడా బియ్యం, నిత్యావసరాలు అందించి మానవత్వం చాటుకున్నారు. కార్యక్రమంలో లిటిల్ సోల్జర్స్ ఫౌండేషన్ ప్రతినిధులు కర్నాటి నరేష్,బోడకుంటి శ్రీనివాస్, కోలా సుమన్ పాల్గొన్నారు.

2వతేదీవరకు కబడ్డీ టీంలు పేర్లు నమోదు చేసుకోవాలి

నవతెలంగాణ -పెద్దవూర



ఫిబ్రవరి 2వ వతేది వరకు మండలంలో కబడ్డీ టీముల వివరాలు స్థానిక పోలీస్ స్టేషన్ లో నమోదు చేసుకోగలరని పెద్దవూర ఎస్ఐ వీరబాబు తెలిపారు. శుక్రవారం స్థానిక పోలీస్ స్టేషన్ లో ఆయన విలేకరుల సమావేశం లో మాట్లాడారు.జిల్లా ఎస్పీ శరత్ చంద్ర పవార్ ఆదేశాల ప్రకారం మిర్యాలగూడ డీఎస్పీ రాజశేఖర్ రాజు,నాగార్జున సాగర్ సీఐ బీసన్న పర్యవేక్షణలో పెద్దవూర మండలంలో పోలీస్ వారి తరపున కబడ్డీ పోటీలు నిర్వహిస్తున్నట్టు తెలిపారు. పెద్దవూర మండలంలోని కబడ్డీ పోటీల్లో పాల్గొనేవారు వారి వివరాలను స్థానిక పోలీస్ స్టేషన్లో కబడ్డీ టీమ్‌లను నమోదు చేసుకోగలరని కోరారు. నమోదు చేయించుకున్న తర్వాత మండలంలోని జెడ్పీహెచ్ఎస్ స్కూల్ లో లేదా,బీసీ హాస్టల్ నాగార్జునసాగర్ లో కబడ్డీ పోటీలు నిర్వహించనున్నట్లు తెలిపారు. మండలస్థాయి పోటీల్లో ప్రథమ బహుమతి 2500,ద్వితీయ బహుమతి 1500,తృతీయ బహుమతి 1000 లు ఇవ్వనున్నట్టు తెలిపారు.

తాగునీటి పైపులైనుకు మరమ్మతులు

నవ తెలంగాణ- నకిరేకల్



నకిరేకల్ మున్సిపాలిటీ పరిధిలోని 14 వ వార్డు వీటీకాలనీలో గర్రె విశ్వనాథం ఇంటి ముందు తాగునీటి పైప్ లైన్ పగిలి సీసీ రోడ్డు కింద నుంచి లీకై వృథాగా పోతుండగా మున్సిపల్ చైర్మన్ రజిత-శ్రీనివాస్ శుక్రవారం మున్సిపల్ సిబ్బందిచే మరమ్మతు పనులు చేయించారు. కార్యక్రమంలో మున్సిపల్ ఫిట్టర్ ఇబ్రహీం, పంప్ ఆపరేటర్ శ్రీనివాస్, సిబ్బంది రవి, రమేష్ పాల్గొన్నారు.

తాటిచెట్టు పైనుండి పడి గీత కార్మికుడు మృతి



నవతెలంగాణ-తుంగతుర్తి

తాటిచెట్టు పైనుండి పడి గీతకార్మికుడు మృతి చెందిన ఘటన మండల పరిధిలోని అన్నారం గ్రామంలో గురువారం సాయంత్రం చోటుచేసుకుంది. స్థానిక ఎస్సై క్రాంతి కుమార్ తెలిపిన వివరాల ప్రకారం.. గ్రామానికి చెందిన గీత కార్మికుడు తండ రాజయ్య(53) రోజు మాదిరిగానే గురువారం సాయంత్రం తాడు ఎక్కుచున్న క్రమంలో మోకుజారి క్రిందపడి అక్కడికక్కడే మరణించినట్లు తెలిపారు. మృతుడికి భార్య, కుమార్తె, కుమారుడు కలరు. మృతుడి కుటుంబ సభ్యుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి, పోస్టుమార్టం నిమిత్తం మృతదేహాన్ని తుంగతుర్తి హాస్పిటల్‌కి తరలించి పోస్టుమార్టం అనంతరం మృతదేహాన్ని వారి కుటుంబ సభ్యులకు అప్పగించినట్లు ఎస్సై క్రాంతి కుమార్ తెలిపారు.

అధికారులు సమయపాలన పాటించాలి

- జిల్లా అదనపు(రెవిన్యూ) కలెక్టర్ పి.రాంబాబు



నవతెలంగాణ-నేరేడుచర్ల

అధికారులు సమయపాలన పాటిస్తూ ప్రజలకి అందుబాటులో ఉండాలని మున్సిపాల్టీ ప్రత్యేక అధికారి, జిల్లా అదనపు కలెక్టర్ పి.రాంబాబు అన్నారు. శుక్రవారం నేరేడుచర్ల మున్సిపాల్టీ కార్యాలయంలో మున్సిపాల్టీ ప్రత్యేక అధికారి, జిల్లా అదనపు కలెక్టర్ పిరాంబాబు అధికారులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ ఇంటి పన్నులు పూర్తిగా వసూళ్ళు చేయాలని, యల్ఆర్ఎస్ దరఖాస్తులను పరిశీలించాలని, వార్డులలో శానిటేషన్ పనులు ప్రతిరోజు చేయాలని సిబ్బందికి పలు సూచనలు చేశారు. అలాగే వార్డు అధికారుల విధివిధానాల గురించి అదనపు కలెక్టర్ తెలియజేసారు. ఈ సమావేశంలో మున్సిపల్ కమిషనర్ అశోక్ రెడ్డి, ఇంచార్జ్ ఏ ఈ స్వాతి,ఆర్ ఐ యన్.సైదులు, శానిటరీ సూపర్వైజర్లు షేక్ జానీ, బి.వెంకటేశ్వర్లు, వివిధ విభాగాధిపతులు, అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

ప్రభుత్వ ఆస్పత్రులను బలోపేతం చేయాలి

- 80శాతం మందులు బయటినుంచి తెచ్చుకోవాల్సి వస్తోంది
- ప్రయివేట్ హాస్పిటల్‌లో మెడికల్ మాఫియాని అరికట్టాలి
- పీఓడబ్ల్యు జిల్లా ప్రధాన కార్యదర్శి కొత్తపల్లి రేణుక, పీవైఎల్ జిల్లా నాయకులు కరుణాకర్



నవతెలంగాణ-సూర్యాపేట కలెక్టరేట్

ప్రభుత్వ హాస్పిటల్స్‌ను బలోపేతం చేస్తూ, ప్రయివేట్ హాస్పిటల్స్ మెడికల్ మాఫియాను అరికట్టాలని పీఓడబ్ల్యు జిల్లా ప్రధాన కార్యదర్శి కొత్తపల్లి రేణుక, పీవైఎల్ జిల్లా నాయకులు వాస కరుణాకర్‌లు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. శుక్రవారం కలెక్టరేట్ కార్యాలయం ముందు పీఓడబ్ల్యు, పివైఎల్ ఆధ్వర్యంలో ప్రభుత్వ ఆస్పటల్ బలోపేతం చేయాలని, ప్రభుత్వ హాస్పిటల్స్‌లలో మెడికల్ మాఫియాను అరికట్టాలని డిమాండ్ చేస్తూ ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రభుత్వ హాస్పిటల్స్‌లలో కనీస సౌకర్యాలు కరువయ్యాయని, డాక్టర్ల నిర్లక్ష్యం వలన రోగులు అనేక రకాల ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని అన్నారు. నూటికి 80 శాతం మందులు హాస్పిటల్‌లో కాకుండా బయట నుంచి తెచ్చుకోవాల్సి వస్తుందని దీని వలన రోగులు అనేక రకాలుగా ఇబ్బందులు పడుతూ, ఆర్థిక సమస్యలు ఎదుర్కొంటున్నారని వారు ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వ హాస్పిటల్లో ఈసీజీ చేసేవారు లేక వార్డ్ బాయ్స్ చేత ఈసీజీ చేయిస్తున్నారని, అందువలన సరైన రోగ నిర్ధారణ కాక ప్రజలు అనేక రకాల ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని వారు ఆరోపించారు. మాతా శిశు విభాగం దగ్గర నిర్మిస్తున్న సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్ నిర్మాణంలో కాంట్రాక్టర్ సరియైన రక్షణ చర్యలు తీసుకోకపోవడం వలన ప్రజలు అనేక రకాల ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని వారు ఆరోపించారు. వెంటనే కాంట్రాక్టర్‌పై చర్యలు తీసుకోవాలని వారు డిమాండ్ చేశారు. అదేవిధంగా ప్రయివేట్ హాస్పిటల్స్‌లో కూడా కనీస శుభ్రత పాటించడం లేదని, మెడిసిన్‌పై విపరీతమైన రేట్లు వేస్తూ ప్రజలను దోపిడి చేస్తున్నారని ఆరోపించారు. ప్రయివేట్ హాస్పిటల్స్ వారు పిఆర్ఓ వ్యవస్థ ద్వారా ప్రజలను విపరీతంగా దోచుకుంటున్నారని, వెంటనే పిఆర్వో వ్యవస్థను రద్దు చేసే విధంగా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వ హాస్పిటల్‌లో సౌకర్యాలు మెరుగుపరచకుండా, ప్రయివేట్ మెడికల్ మాఫియాను అరికట్టకుండా ప్రభుత్వం నిర్లక్ష్యం వహిస్తే రాబోయే రోజులలో తమ సంఘాల ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాలు నిర్వహిస్తామని ప్రభుత్వాన్ని హెచ్చరించారు. అనంతరం డీఎంహెచ్ఓ కోటాచలంకి వివిధ డిమాండ్లతో కూడిన వినతి పత్రాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో పీఓడబ్ల్యు జిల్లా అధ్యక్షులు మారసాని చంద్రకళ, ఉపాధ్యక్షులు సూరం రేణుక, సహాయ కార్యదర్శి సంతోషిమాత, కోశాధికారి మోటకట్ల జయమ్మ, జిల్లా కమిటీ సభ్యులు ఐతరాజు పద్మ, హుజూర్నగర్ డివిజన్ అధ్యక్ష, కార్యదర్శులు లక్ష్మి, పావని, ఉపాధ్యక్షులు సయ్యద్ రేష్మ, కోశాధికారి శ్యామల పివైఎల్ జిల్లా నాయకులు గోగుల వీరబాబు, సైదులు, చిట్టి, శ్రీదేవి, గుండగాని రేణుక, పుప్పాల సైదమ్మ తదితరులు పాల్గొన్నారు.



ప్రజా సమస్యలపై రాజీలేని పోరాటాలు

- సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి మల్లు నాగార్జున రెడ్డి

నవతెలంగాణ-సూర్యాపేట

ప్రజా సమస్యల పరిష్కారం కోసం రాజీలేని పోరాటాలు నిర్మిస్తామని సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి మల్లు నాగార్జున రెడ్డి అన్నారు. శుక్రవారం స్థానిక మల్లు వెంకట నరసింహారెడ్డి భవన్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. అధికారంలో ఎవరున్నా, ఏ పార్టీ ఉన్నా ఇచ్చిన హామీలు అమలు కోసం ప్రశ్నిస్తామని అన్నారు. శ్రామికుల దోపిడి, సామాజిక అణచివేత, సరళీకృత ఆర్థిక విధానాలపై బలమైన ఉద్యమాలు నిర్మిస్తామని పేర్కొన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల ముందు ప్రజలకు ఇచ్చిన వాగ్దానాలను అమలు చేయడంలో నిర్లక్ష్యంగా వ్యవహరిస్తుందని ఆరోపించారు. ఈనెల 26 నుండి పథకాలు అమలు చేస్తామని చెప్పిన ప్రభుత్వం మండలానికి ఒక గ్రామాన్ని మాత్రమే ఎంపిక చేసి చేతులు దులుపుకుందని విమర్శించారు.జమిలి ఎన్నికలు రాజ్యాంగ స్ఫూర్తికి విరుద్ధమన్నారు. కేంద్ర ప్రభుత్వం వెంటనే ఈ ప్రతిపాదికను విరమించాలని కోరారు. పేదలకు ఇల్లు, ఇళ్ల స్థలాలు కేటాయించి, ఇంటి నిర్మాణానికి 15 లక్షలు ఇవ్వాలన్నారు. మహిళలపై జరుగుతున్న దాడులను అరికట్టాలని కోరారు. రోజు రోజుకు పెరుగుతున్న నిత్యవసర వస్తువుల ధరలను నియంత్రించడంలో కేంద్ర ,రాష్ట్ర ప్రభుత్వాలు ఘోరంగా వైఫల్యం చెందాయని విమర్శించారు. రైతాంగానికి వెంటనే రైతు భరోసా రైతుల ఖాతాలో జమ చేయాలని కోరారు. ప్రైవేట్ రంగంలో రిజర్వేషన్లు కల్పించాలని ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. పేదలకు విద్య, వైద్యం ఉచితంగా అందించాలని కోరారు. కార్మికులకు కనీస వేతనం 26 వేల రూపాయలు ఇవ్వాలన్నారు. వ్యవసాయ కార్మికులకు రాష్ట్ర ప్రభుత్వం ఇస్తామన్న 12 వేల రూపాయలు ఎలాంటి షరతులు లేకుండా అమలు చేయాలని కోరారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీ రిజర్వేషన్లు 42 శాతానికి పెంచాలని, ఏబిసిడి వర్గీకరణ వెంటనే పూర్తి చేయాలన్నారు. కులాంతర వివాహితుల రక్షణ చట్టం తీసుకురావాలన్నారు. ప్రైవేటు విద్యాసంస్థల్లో పనిచేస్తున్న టీచర్ల సమస్యలు పరిష్కరించాలని కోరారు. వృత్తిదారుల రక్షణకు చర్యలు చేపట్టాలన్నారు. ఎస్సారెస్పీ కాలువ ద్వారా నీటిని విడుదల చేసి పంట పొలాలను కాపాడాలని కోరారు. ఈ సమావేశంలో రాష్ట్ర కమిటీ సభ్యులు నెమ్మాది వెంకటేశ్వర్లు, కొలిశెట్టి యాదగిరిరావు, జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ములకలపల్లి రాములు, మట్టిపల్లి సైదులు, కోట గోపి పాల్గొన్నారు.

ఏరియా ఆసుపత్రిలో రోగులకు అల్పాహారం పంపిణీ



నవతెలంగాణ-సూర్యాపేట

ప్రముఖ పారిశ్రామిక వేత్త, సుధాకర్ పీవీసీ వ్యవస్థాపకులు స్వర్గీయ మీలా సత్యనారాయణ 94వ జయంతి సందర్భంగా శుక్రవారం స్థానిక ఏరియా ఆసుపత్రిలో పబ్లిక్ క్లబ్ ఇసి మెంబర్ రాచకొండ శ్రీనివాస్ ఆధ్వర్యంలో శ్రీ భానుపురి సేవా బృందం సభ్యులు రోగులకు అల్పాహారం పంపిణీ చేశారు. ఈ సందర్భంగా పబ్లిక్ క్లబ్ ఇసి మెంబర్ రాచకొండ శ్రీనివాస్ మాట్లాడుతూ మీలా సత్యనారాయణ సుధాకర్ పివిసి సంస్థను స్థాపించి వందలాది మందికి ఉద్యోగాలు, ఉపాధి కల్పించారని పేర్కొన్నారు. మీలా సత్యనారాయణ జయంతి సందర్భంగా ఏరియా ఆసుపత్రికి చికిత్స కోసం వచ్చే రోగులకు, వారి సహాయకులకు అల్పాహారం పంపిణీ చేయడం సంతోషంగా వుందన్నారు. ఈ కార్యక్రమంలో భానుపురి సేవా బృందం సభ్యులు శ్రీరంగం రాము, నాగరాజు పాల్గొన్నారు.

వాసవి మాత ఆత్మార్పణ దినోత్సవాన్ని అధికారికంగా నిర్వహించాలి



నవ తెలంగాణ-సూర్యాపేట

ఆర్యవైశ్యుల కులదేవత శ్రీ వాసవి మాత ఆత్మార్పణ దినోత్సవాన్ని తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అధికారికంగా నిర్వహించాలని ఆర్యవైశ్య సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి బండారు రాజా శుక్రవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. పెనుగొండ క్షేత్రంలోని శ్రీ వాసవి మాతకు ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు పట్టు వస్త్రాలు సమర్పించడం అభినందనీయమన్నారు. తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సైతం వాసవి మాత ఆత్మార్పణ చేసుకున్న రోజును అధికారికంగా నిర్వహించి ఆర్యవైశ్యులను గౌరవించాలని పేర్కొన్నారు. త్వరలో జరగబోవు మున్సిపల్ గ్రామపంచాయతీ, జిల్లా పరిషత్తుల్లో ఆర్యవైశ్యులకు ఎక్కువ స్థానాల కేటాయించాలని కోరారు.

కేజీబీవీ విద్యార్థినులను పక్కా భవనానికి తరలింపు




నవతెలంగాణ-నాగారం

నాగారం మండలానికి సంబంధించిన కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయం పక్కాభవనము లేక అరవపల్లి మండల కేంద్రంలోని కేజీబీవీలో గత కొద్ది రోజులుగా పాఠశాలను నిర్వహిస్తుండడంతో శుక్రవారం మండల పరిధిలోని వర్ధమానుకోట గ్రామంలో పక్కా భవన నిర్మాణం పూర్తి అయినందున స్థానిక తహసిల్దార్ బ్రహ్మయ్య విద్యార్థినులను అర్వపల్లి కేజీబీవీ విద్యాలయం నుండి తరలించారు. అనంతరం వారు మాట్లాడుతూ పక్కా భవనము విశాలమైన వాతావరణంతో విద్యార్థినులు మంచిగా చదువుకొని తల్లిదండ్రులకు, గురువులకు పేరు ప్రతిష్టలు తేవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో జూనియర్ అసిస్టెంట్ మహేశ్వరి, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

డ్రగ్స్, సైబర్ నేరాలపై అవగాహనా సదస్సు

నవతెలంగాణ-చిలుకూరు



డ్రగ్స్, సైబర్ మోసాలకు బలి కావద్దని చిలుకూరు ఎస్ఐ సురభి రాంబాబు అన్నారు. శుక్రవారం మండల కేంద్రంలోని తెలంగాణ సాంఘిక బాలుర గురుకుల పాఠశాల, కళాశాలలో షీ టీమ్స్ సైబర్ నేరాలపైన గంజాయి డ్రగ్స్ మత్తుమందులపై పోలీస్ కళాబృందంచే అవగాహన కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. విద్యార్థులు, యువత సైబర్ నేరగాళ్లకు ఆకర్షితులు కావొద్దని, మెసేజ్ లలో వచ్చే బ్లూ లింక్ అనుసరించి వ్యక్తిగత వివరాలు నమోదు చేయవద్దన్నారు. ఇటువంటి వారి కోసం సైలెంట్‌గా టోల్ ఫ్రీ నెంబర్ 1930 తెలియపరచాలన్నారు. ఈ కార్యక్రమంలో కోదాడ షీటీం ఏఎస్ఐ కృష్ణమూర్తి, కళాశాల ప్రిన్సిపాల్ డి వెంకటేశ్వర్లు, హెడ్ కానిస్టేబుల్ శ్రీకాంత్, కోదాడ మహిళ షీ టీం కానిస్టేబుల్ సాయి జ్యోతి, కళాబృందం ఇన్చార్జి ఎల్లయ్య, గోపయ్య చారి పాల్గొన్నారు

నేడు మిట్స్‌లో మెగా ప్లేస్‌మెంట్స్

నవతెలంగాణ-చిలుకూరు

స్థానిక మిట్స్ ఇంజనీరింగ్ కళాశాలలో ఫిబ్రవరి ఒకటో తేదీన మెగా ప్లేస్ మెంట్ డ్రైవ్ నిర్వహిస్తున్నట్లు మీట్స్ ఇంజనీరింగ్ కళాశాల సెక్రెటరీ, కరస్పాండెంట్ ప్రీతిరెడ్డి అన్నారు. శుక్రవారం మండలంలోని మీట్స్ ఇంజనీరింగ్ కళాశాలలో విలేకరులతో మాట్లాడుతూ సినరం కన్సల్టెన్సీ ప్రైవేట్ లిమిటెడ్ ఆధ్వర్యంలో 7 మల్టీ నేషనల్ కంపెనీలలో 465 ఉద్యోగ అవకాశాలు ఉన్నందున ఈ అవకాశాలను సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో మిట్స్ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ సీహెచ్.కేశవరెడ్డి పాల్గొన్నారు.

విద్యార్థులు ఉన్నత ఆశయంతో చదివాలి

- జిల్లా కలెక్టర్ తేజస్ నందలాల్ పవార్



నవతెలంగాణ-సూర్యాపేటరూరల్

విద్యార్థులు ఉన్నత ఆశయంతో చదివి సమాజంలో గుర్తింపు తెచ్చుకోవాలని జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్ అన్నారు. శుక్రవారం సూర్యాపేట మండల పరిధిలోని ఇమాంపేట తెలంగాణ ఆదర్శ పాఠశాలను జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్ సందర్శించారు. ఈ సందర్భంగా మధ్యాహ్న భోజన నాణ్యతను అలాగే మెనూ పరిశీలించి విద్యార్థులతో కలిసి వారితో ముచ్చటిస్తూ సహపంక్తి భోజనం చేశారు. ద్యార్థులు ఏవిధంగా చదవాలి, పరీక్షలు ఎలా రాయాలని పలు సూచనలు విద్యార్థులకు కలెక్టర్ చేశారు. తదుపరి పాఠశాలలో నిర్వహిస్తున్న కెరియర్ కౌన్సిలింగ్ అండ్ గైడెన్స్ అనే రెండు రోజుల శిక్షణ కార్యక్రమంలో కలెక్టర్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లాలోని అన్ని ప్రభుత్వ యాజమాన్యాల ఉన్నత పాఠశాలకు సంబంధించి హాజరవుతున్న యాక్టివ్ టీచర్లను ఉద్దేశించి ఆయన మాట్లాడారు. పదవ తరగతి విద్యార్థులకు రానున్న 50 రోజుల సమయాన్ని సద్వినియోగం చేసుకుని, మంచి జిపిఎతో పాటు నాణ్యమైన ఫలితాలు సాధించాలని సూచించారు. శిక్షణకు హాజరైన ఉపాధ్యాయులకు ప్రేరణ ఇచ్చే క్రమంలో అత్యంత నిరుపేద స్థితిలో ఉన్న ప్రభుత్వ పాఠశాల విద్యార్థి ఒక ప్రాథమిక పాఠశాల ఉపాధ్యాయుడి సహకారంతో, మార్గనిర్దేశకత్వంలో ఒక జిల్లా కలెక్టర్‌గా జీవితంలో స్థిరపడడానికి కారణమయ్యారని కావున విద్యార్థి బావి జీవితానికి ఉపాధ్యాయుడు పాత్ర ఎంత ప్రధానమైనదనే విషయాన్ని ఈ సందర్భంగా కలెక్టర్ వివరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా విద్యాశాఖ అధికారి కె.అశోక్ , క్వాలిటీ కోఆర్డినేటర్ జనార్ధన్, ప్రిన్సిపాల్ బి.రమేష్ రిసోర్స్ పర్సన్స్ మారం పవిత్ర, శ్రీనివాస్, వెంకటేశ్వర్లు , జాఫర్, రమేష్ బాబు ,చంద్రశేఖర్ రెడ్డి, బ్రహ్మారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

బిక్షం నాయక్ ఆశయ సాధనకు కృషి చేయాలి



- సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు మట్టిపల్లి సైదులు

నవతెలంగాణ-మోతె

బానోత్ బిక్షం నాయక్ ఆశయ సాధన కోసం ప్రతి ఒక్కరూ కృషి చేయాలని సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు మట్టిపల్లి సైదులు అన్నారు. మోతె మండలం బిక్య తండా గ్రామంలో ఇటీవల అనారోగ్యంతో మృతి చెందిన ఆయన సంతాప సభకు హాజరై మాట్లాడారు. నాడు తెలంగాణ ప్రాంతంలో జరిగిన వీర తెలంగాణ సాయుధ పోరాటంలో ఈ ప్రాంతం నిర్వహించిన పాత్ర మరువలేదని అన్నారు. బానోతు బిక్షం నాయక్ కుటుంబం మొదటినుండి సీపీఐ(ఎం) పార్టీకి అండదండలు ఇస్తూ ఈ ప్రాంతంలో ఎర్రజెండాను నిలబెట్టడంలో ప్రముఖ పాత్ర బానోతు బిక్షం నాయక్ పోషించారని అన్నారు. నేటి యువత ఆయనను స్ఫూర్తిగా తీసుకొని ముందుకు సాగాలని పిలుపునిచ్చారు. అనంతరం ఆయన చిత్రపటానికి పూలమాల వేసి నివాళి అర్పించారు. ఈ కార్యక్రమంలో సీపీఐ(ఎం) మండల కార్యదర్శి ములుకూరి గోపాల్ రెడ్డి, మండల కమిటీ సభ్యులు పోతయ్య, లచ్చరాం నాయక్, మల్లయ్య, మల్లయ్య, ఏసు, లింగయ్య, మధు చేగువేరా, బిక్య తండా సీపీఐ(ఎం) గ్రామశాఖ కార్యదర్శి భానోత్ వెంకన్న, నాయకులు బానోత్ శంకర్, బానోతు రమేష్ నాయక్, గురజాల రమేష్, దోస పాటి చిన్న శ్రీను, సైదా, వెంకన్న, కిషన్, రమేష్, చంద్రు నాయక్, గోలియా పాల్గొన్నారు.

రైస్ మిల్ డ్రైవర్ల వేతన ఒప్పందంపై చర్చలు



నవతెలంగాణ-హుజూర్ నగర్

పట్టణంలోని రైస్ మిల్లర్స్ అసోసియేషన్ భవనంలో రైస్ మిల్లు డ్రైవర్ల వేతన ఒప్పందంపై శుక్రవారం మిల్లు యాజమాన్యంతో చర్చలు జరిగాయి. ఈ సందర్భంగా ఐఎన్టీయూసీ రాష్ట్ర కార్యదర్శి యూనియన్ గౌరవాధ్యక్షుడు ఎరగాని నాగన్న గౌడ్ అధ్యక్షుడు పచ్చిపాల ఉపేందర్ సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షుడు టీఎన్టీయూసీ రాష్ట్ర కార్యదర్శి శ్రీధర్ రోశపతి, నియోజకవర్గం అధ్యక్షుడు బెల్లంకొండ గురువయ్యలు మాట్లాడుతూ పెరుగుతున్న ధరలకు అనుగుణంగా డ్రైవర్ల వేతనాలు పెంచాలని గత దశాబ్ద కాలం క్రితం ఏర్పాటుచేసిన 8 గంటల పని విధానాన్ని కొనసాగించాలని మిల్లు డ్రైవర్లకు పిఎఫ్ ఈఎస్ఐ సౌకర్యం కల్పించాలని యజమాన్యాన్ని కోరారు. వెంటనే వేతన ఒప్పందం అమలు చేయాలన్నారు. ఈ సమావేశంలో రైస్ మిల్లర్ అసోసియేషన్ అధ్యక్షులు పోలిశెట్టి నరసింహారావు, గెల్లి అప్పారావు, ఓరుగంటి నాగేశ్వరరావు, గ్రంధి ప్రమోద్ తదితరులు పాల్గొన్నారు.

రిటైర్మెంట్ వయస్సు పెంపుతో నిరుద్యోగులకు తీవ్ర నష్టం

- తెలంగాణ యువజన సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి అనంతుల మధు



నవ తెలంగాణ-సూర్యాపేట

రాష్ట్ర ప్రభుత్వం యూనివర్సిటీ అధ్యాపకుల రిటైర్మెంట్ వయసు 60 ఏండ్ల నుండి 65 ఏండ్లకుపెంచడం వల్ల నిరుద్యోగులకు తీవ్ర అన్యాయం జరుగుతుందని తెలంగాణ యువజన సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి అనంతుల మధు అన్నారు. శుక్రవారం స్థానిక తెలంగాణ తల్లి విగ్రహం వద్ద రాష్ట్ర ప్రభుత్వం ఉద్యోగుల వయస్సు పెంచడాన్ని నిరసిస్తూ విడుదల చేసిన జీవో ఎంఎస్ 3 ప్రతులను దహనం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా 11యూనివర్సిటీలలో ఖాళీగా ఉన్న సుమారు 2000 అధ్యాపక పోస్టులను భర్తీ చేయకుండా, వివిధ యూనివర్సిటీలలో పని చేస్తున్న సీనియర్ ఫ్యాకలిటీలను వినిగించుకునే పేరుతో రిటర్మెంట్ వయసు పెంచుతు రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయం తీసుకోవడం అన్యాయమన్నారు. సమైక్య రాష్ట్రములో జరిగినట్లే, పోరాడి సాధించుకున్న స్వరాష్ట్రంలో కూడా నిరుద్యోగ యువతకు అన్యాయమే జరుగుతుందని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వం అన్ని శాఖలలో ఖాళీగా ఉన్నా సుమారు 1లక్ష 50 వేల ఉద్యోగాలను వెంటనే భర్తీ చేయాలనీ డిమాండ్ చేశారు. లేని యెడల రాష్ట్ర వ్యాప్తంగా ఉన్నా తెలంగాణ విద్యార్థి ,నిరుద్యోగ యువత మరో పోరాటం చేస్తున్నదని ఆయన హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర నాయకులు బాసిపంగు సునీల్, పోరెళ్ల విష్ణవ్ మార్, రాష్ట్ర అధికార ప్రతినిధి పంతం యాకయ్య, నాయకులు దారావత్ వెంకటేష్ నాయక్, కోడి సురేష్, కొలిక పంగు వాసు, చామకూరి మహేందర్, రాహుల్ నాయక్, శ్యామ్, రోష్ బాబు పాల్గొన్నారు.

ప్రతి ఉద్యోగికీ పదవి విరమణ సహజం

- ఆర్టీసీ డిపో మేనేజర్ సురేందర్



నవతెలంగాణ-సూర్యాపేట

ప్రతి ఒక్క ప్రభుత్వ ఉద్యోగికి పదవీ విరమణ సహజమని ఆర్టీసీ డిపో మేనేజర్ సురేందర్ అన్నారు. శుక్రవారం స్థానిక ఆర్టీసీ డిపోలో డిప్యూటీ సూపరింటెండెంట్ గాజుల దాసు, ఆర్టీసీ కండక్టర్ మైస యాక స్వామిల ఉద్యోగ పదవి విరమణ కార్యక్రమంలో ఆయన హాజరై మాట్లాడారు. డిప్యూటీ సూపర్డెంట్ గాజుల దాసు, ఆర్టీసీ కండక్టర్‌గా మైస యాక స్వామీలు అంకిత భావం నిబద్ధతతో పనిచేయడం అభినందినీయమని పేర్కొన్నారు. సమయానుసారం బస్సులను నడుపుతూ ప్రయాణికులకు ఎలాంటి ఇబ్బందులకు గురికాకుండా విధులు నిర్వహించారని ప్రశంసించారు. ఈ కార్యక్రమంలో ఆర్టీసీ ఎంఎఫ్ చారి, అకౌంటెంట్ జి ఎల్ రావు, సూపరింటెండెంట్ పుల్లయ్య, విశ్రాంత ఉద్యోగుల సంఘం రాష్ట్ర నాయకులు ఈదుల శంకరయ్య, ప్రభాకర్, పివి రావు, వెంకన్న, గ్యారేజ్ కార్మికులు పాల్గొన్నారు.

గిరిజనుల కల నెరవేరేనా..?



- అజ్మీర్ తండా రోడ్డుకు మోక్షం ఎప్పుడో ?
- శంకుస్థాపన చేసి రెండేళ్లవుతున్నా.. నేటికీ మొదలుకాని పనులు
- ఎమ్మెల్యే చొరవ చూపాలని కోరుతున్న తండావాసులు

నవతెలంగాణ-కోదాడ టౌన్

ఖానాపురం నుండి అజ్మీరతండా వరకు బీటీరోడ్డు నిర్మాణం గిరిజనుల చిరకాల కల.. ఏండ్లుగా ఇబ్బందులు పడుతున్న తమ సమస్యను పరిష్కరించాలని అనేకసార్లు అధికారులుచుట్టూ తిరిగారు. ఎవరూ పట్టించుకోలే బీఆర్ఎస్ ప్రభుత్వం రెండవ దఫా అధికారంలోకి వచ్చిన తర్వాత రోడ్డు నిర్మాణానికి ముహూర్తం ఖరారైంది. గత ఏడాది జూన్ 23న రోడ్డు నిర్మాణానికి అప్పటి ఎమ్మెల్యే స్వయంగా శంకుస్థాపన చేశారు. శంకుస్థాపన చేసి రెండు ఏళ్లకు పైగా గడుస్తున్నా నేటికీ రోడ్డు నిర్మాణ పనులు ప్రారంభం కాలేదు. రోడ్డు నిర్మాణానికి రూ.74 లక్షల మేర నిధులు కూడా మంజూరు అయి ఉన్నాయి. అయినప్పటికీ పనులు ప్రారంభం కాకపోవడం, కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి రావడంతో గత ప్రభుత్వంలో ప్రారంభం కానీ పనుల యొక్క నిధులను తాత్కాలికంగా నిలిపివేసింది.



రహదారిపై నరకం చూస్తున్న గిరిజనులు

అజ్మీర్ తండా అనంతగిరి మండలం ఖానాపురం ఆవాస గ్రామంలో ఉంది. సుమారు 500లకు పైగా జనాభా ఉన్న తండా. ఖానాపురం నుండి సుమారు రెండు కిలోమీటర్ల వరకు ఉన్న రహదారి అంతా గుంతలు గుంతలుగా ఉండి ప్రయాణికులకు నరకం చూపిస్తోంది. ఈ రహదారి గుండా గిరిజనులు నిత్యం కోదాడ పట్టణానికి వివిధ పనుల నిమిత్తం, విద్యార్థులు చదువుకై వెళుతూ ఉంటారు. వర్షాకాలం వస్తే మాత్రం రహదారి మొత్తం బురదతో నిండి ఉంటోంది. ఆ సమయంలో ఈ తండాకు వెళ్లేందుకు సాధ్యపడదు. ఈ రహదారి గుండా ఒక పెద్ద వాహనం వస్తే మరో వాహనం వెళ్లేందుకు అవకాశం ఉండదు. వేసవికాలంలో వచ్చే గాలి దుమ్ముల సమయంలో ఒక్కోసారి విద్యుత్ కి తీవ్ర అంతరాయం ఏర్పడుతుందని. ఆ సమయంలో అధికారులకు ఎవరికి చెప్పిన పట్టించుకోరని గిరిజనుల వాపోతున్నారు. కోదాడ పట్టణానికి వెళ్లిన విద్యార్థులు సాయంత్రం సమయంలో ఇంటికి వచ్చే క్రమంలో ఖానాపురం వరకే ఆటోలో వస్తాయి. అక్కడి నుండి కాలినడకన వారు తండాకు చేరుకోవాల్సి ఉంటుంది. విద్యార్థులకు స్టడీ అవర్స్ వల్ల ఒకోసారి సమయం ఎక్కువగా పడుతుంది. ఆ క్రమంలో ఈ రహదారి ఏటువంటి వెలుతురు లేకపోవడంతో గుంతలు గుంతలుగా ఉండటంతో ప్రమాదాలు సంభవిస్తున్నాయని తండావాసులు వాపోతున్నారు.

18 మంది రైతులను ఒప్పించిన నాయకులు..

అజ్మీర్ తండా రోడ్డు నిర్మాణానికి కొంతమేర భూములను కోల్పోవాల్సి వస్తుందని రహదారి వేసే క్రమంలో పక్కన పంట పొలాల్లో ఉండడంతో 22 మంది రైతులు మొదట్లో వ్యతిరేకించారు. ఈ క్రమంలోనే గతంలో నాయకులు చొరవ చూపి స్థానికంగా ఉన్న రైతులతో మాట్లాడి రోడ్డు వేయడం వల్ల కలిగే ప్రయోజనాలు దృష్టికి తీసుకువెళ్లారు.. పలుమార్లు చర్చల అనంతరం ఎట్టకేలకు 18 మంది రైతులను రోడ్డు నిర్మాణానికి అనుకూలంగా ఒప్పించారు. మిగిలిన నలుగురు రైతుల కొంతమేర అభ్యంతరం చెపుతు ఉండటం వలన రోడ్డు నిర్మాణం ఆగుతుందా లేక ఇతర కారణాలు ఏవైనా అనేది తెలియదు. అజ్మీర్ తండాకు ఎమ్మెల్యే పద్మావతి రెడ్డి అంతర్గత సిమెంట్ రోడ్డు ప్రారంభోత్సవానికి వచ్చిన సందర్భంలో రోడ్డు నిర్మాణం విషయం ఆమె దృష్టికి తీసుకు వెళ్లారు. తండావాసులు ఇబ్బందుల దృష్ట్యా, స్పందించిన ఎమ్మెల్యే పద్మావతి రెడ్డి.. అక్కడే ఉన్న నాయకులకి, అధికారులకు త్వరితగతన ఎట్టి పరిస్థితిలో సమస్య పరిష్కరించాలని ఆదేశించారు. ఎమ్మెల్యే స్వయంగా చెప్పినప్పటికీ ఇంతవరకు ఆ రోడ్డు నిర్మాణంపై అధికారులు నాయకులు దృష్టి పెట్టలేదు. దీంతో తమ రోడ్డు నిర్మాణం కలగానే ఉంటుందేమోనని గిరిజనులు ఆందోళన చెందుతున్నారు.

నిత్యం నరకం చూస్తున్నాం: కాంతారావు (అజ్మీర తండా వాసి)



నేను వికలాంగుడిని. పనిమీద నిత్యం కోదాడ వెళ్లాల్సిన పరిస్థితి. నా వద్ద ఉన్న ట్రై సైకిల్‌తో వెళ్లే క్రమంలో రోడ్డు గుంతలు గుంతలుగా ఉండడంతో వెళ్లడానికి ఇబ్బందులు పడుతున్న. సుమారు రెండు కిలోమీటర్ల వరకు ఖానాపురం వరకు గుంతలలోనే వెళ్లాల్సి వస్తుంది. బడులకు వెళ్లి వచ్చే పిల్లలు ఇబ్బందులు పడుతున్నారు. మా రోడ్డు పరిస్థితి చూసి ఎమ్మెల్యే పనులు ప్రారంభమయ్యేలా చర్యలు తీసుకోవాలి.

మట్టిరోడ్డులో గుంతలు పూడ్చివేత

నవతెలంగాణ-యాదగిరిగుట్టరూరల్

యాదగిరిగుట్ట మండలం మాసాయిపేట శుక్రవారం మాసాయి పేట నుండి తాళ్లగూడెం, పెద్దకందు కూరు వెళ్లే మట్టి రోడ్డులో గుంతలను మాజీ వార్డు సభ్యులు కల్లెం విజయ జహంగీర్‌గౌడ్ సొంత నిధులతో కాంగ్రెస్ గ్రామ శాఖ అధ్యక్షులు పాండవుల సత్య ప్రకాష్ ఆధ్వర్యంలో పూడ్చివేత కార్యక్రమం నిర్వహి ంచారు.



ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ డైరెక్టర్ ఎండి.నసీరుద్దీన్, మండల మాజీ కో ఆప్షన్ సభ్యులు ఎండి. యాకూబ్, ఎండి ఉస్మాన్, వాకిటి కృష్ణ, రామనర్సయ్య, తదితరులు పాల్గొన్నారు.

ఆలేరు మున్సిపల్ కమిషనర్‌గా శ్రీనివాస్

నవతెలంగాణ-ఆలేరుటౌన్

ఆలేరు మున్సిపల్ నూతన కమిషనర్‌గా బి. శ్రీనివాస్ శుక్రవారం ఉద్యోగ బాధ్యతలు చేపట్టారు. గతంలో హైదరాబాద్ సెక్రెటరీ ఏ ఎస్‌ఓగా శ్రీనివాస్ విధులు నిర్వహించారు. గతంలో మున్సిపల్ కమిషనర్‌గా పనిచేసిన లక్ష్మి రాష్ట్ర ప్రభుత్వ సలహాదారు కేశవరావు వ్యక్తిగత కార్యదర్శిగా బదిలీపై వెళ్లారు.



వినియోగదారులకు చేరువలో మరిన్ని నాణ్యమైన సేవలు

నవతెలంగాణ-భువనగిరి

భువనగిరి పట్టణ పరిసర ప్రాంతాల్లోని ప్రజలకు మరిన్ని నాణ్యమైన సేవలను అందించడానికి 'వారధి సర్వీసెస్' ఆన్‌లైన్ సంస్థ కృషి చేస్తుందని సామాజిక కార్యకర్తలు కొడారి వెంకటేష్, డాక్టర్ ర్యాకల శ్రీనివాస్ అన్నారు. శుక్రవారం భువనగిరి కిసాన్‌నగర్‌లో వారధి సర్వీసెస్ ఆన్‌లైన్ సేవలను వారు ప్రారంభించి మాట్లాడారు. భువనగిరి పరిసర ప్రాంతాల్లోని ప్రజలకు అన్ని రకాల ఆన్‌లైన్ సేవలు, మొబైల్, డీటీహెచ్ రిచార్జ్ సేవలందించే వారధి సర్వీసెస్ ఆన్‌లైన్ సేవలను సద్వినియోగం చేసుకోవాలని కోరారు. నాణ్యమైన, సత్వరసేవలను అందించిన వినియోగదారుల మన్ననలు పొందాలని వారధి సర్వీసెస్ యాజమాన్యానికి సూచించారు. వారధి సర్వీసెస్ ఆన్‌లైన్ సేవల ప్రారంభ కార్యక్రమంలో సంస్థ యాజమాన్యం చుక్కలరాము, మెండెఅంజయ్య, నాయకులు పుట్టవీరేష్, బాత్కఅశోక్, నక్కల చిరంజీవి, మర్రి పాండు, బెల్లిచంద్రశేఖర్, రాసాల మధుకర్, ఎడ్ల సత్తిరెడ్డి, చందుపట్ల సుజిత్, హమీద్ పాల్గొన్నారు.



కేంద్ర ప్రభుత్వం కనీస పెన్షన్ రూ.5వేలకు పెంపు కోసం దేశవ్యాప్త ఉద్యమం

నవతెలంగాణ-భువనగిరి

కేంద్ర ప్రభుత్వం వికలాంగుల కనీస పెన్షన్ రూ.5వేలకు పెంచాలని, అంత్యోదయ రేషన్ కార్డ్స్, ఉపాధి హామీచట్టంలో జాబ్ కార్డ్స్ ఇచ్చి 200 రోజులు పని కల్పించాలని డిమాండ్ చేస్తూ భువనగిరిలోని స్థానిక వినాయక చౌరస్తా వద్ద ఎన్పీఆర్డీ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో పోస్టర్‌ను శుక్రవారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆ జిల్లా అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు సూర్పంగా ప్రకాశ్, వనం ఉపేందర్ మాట్లాడారు. దేశంలో 2011నుండి పెన్షన్లలో కేంద్ర ప్రభుత్వం వాటా కేవలం రూ.300 మాత్రమే చెల్లిస్తుందన్నారు. నిత్యావసర సరకుల ధరలు రూ.300 రేట్లు పెరిగినయన్నారు. కానీ పెన్షన్స్ మాత్రం పెంచకుండా కేంద్ర ప్రభుత్వం నిర్లక్ష్యం చేస్తుందన్నారు. ధరల పెరుగుదల సూచికి పెన్షన్స్ అనుసంధానం చేయాలని, కేంద్ర ప్రభుత్వం ఇస్తున్న ఇందిరా గాంధీ జాతీయ వికలాంగుల పెన్షన్ పథకాన్ని వికలాంగులందరికి వర్తింపచేయాలనపి కోరారు. రాజస్థాన్ రాష్ట్రం మాదిరిగా పెన్షన్ పొందడం వికలాంగుల హక్కుగా కేంద్ర ప్రభుత్వం ప్రత్యేక చట్టం చేయాలని డిమాండ్ చేశారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు వికలాంగులు రాయితీలు పొందేందుకు యూడీ ఐడీకార్డునే గుర్తింపుగా పరిగణించాలని డిమాండ్ చేశారు ఈ కార్యక్రమంలో ఎన్పీఆర్టీ జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ బోల్లపెల్లి స్వామి, ఎన్పిఆర్డి జిల్లా కోశాధికారి కొత్త లలిత, పాండాల శ్రీహరి, యాదగిరి నరసయ్య పాల్గొన్నారు.



మందకృష్ణ మాదిగకు సన్మానం

నవతెలంగాణ-భువనగిరి

30 ఏండ్ల నుండి ఎమ్మార్పీఎస్ ఉద్యమం ద్వారా ఏబీసీడీ వర్గీకరణ కోసం పోరాటం చేస్తున్న మంద కృష్ణ మాదిగకు కేంద్ర ప్రభుత్వం పద్మశ్రీ అవార్డు ఇచ్చి గౌరవించి నందుకుగాను శుక్రవారం యాదాద్రి భువనగిరి జిల్లా వార్ అసోసియేషన్ ద్వారా న్యాయవాదుల సమక్షంలో సన్మానం చేశారు. వార్ అసోసియేషన్ అధ్యక్షులు బబ్బూరి హరినాథ్ అధ్యక్షతన నిర్వహించిన ఈ కార్యక్రమంలో సీనియర్ న్యాయవాదులు నాగారం అంజయ్య, కలకుంట్ల జయ, వైస్ ప్రెసిడెంట్ నిసంగి విద్యాసాగర్, బడాల శ్రీనివాస్, పటేల్, వేముల అశోక్, పాశం శ్రీధర్, గోదా వెంకటేశం, వరాల నర్సిరెడ్డి, న్యాయవాదులు పాల్గొన్నారు.



పాఠశాలలో విద్యార్థుల స్వపరిపాలన మధుర జ్ఞాపకం

నవతెలంగాణ-రామన్నపేట

విద్యను అభ్యసిస్తున్న సమయంలో పాఠశాలల్లో నిర్వహించే విద్యార్థుల స్వపరిపాలన దినోత్సవాలు విద్యార్థులకు ఒక మధుర జ్ఞాపకాలుగా ఉంటాయని వివేకానంద డివైన్ మోడల్ స్కూల్ వ్యవస్థాపకులు తిరుగుడు మల్లికార్జున్ అన్నారు. శుక్రవారం వివేకానంద డివైన్ మోడల్ స్కూల్‌లో శుక్రవారం ఘనంగా స్వయం పరిపాలన దినోత్సవం జరుపుకున్నారు. విద్యార్థులే ఉపాధ్యాయులుగా, అధికారులుగా, ప్రజా ప్రతినిధులుగా మారి తోటి విద్యార్థులకు పాఠాలు బోధిస్తూ మార్గ నిర్దేశం చేశారు. కలెక్టర్‌గా నీల స్ఫూర్తి, డీఈవోగా గొరిగే బావిక, ఎంఈవోగా ఏళ్ల భవిత, కరస్పాండెంట్‌గా ముడిపల్లి దీక్షిత, ప్రిన్సిపాల్‌గా ఫహీమీదా వ్యవహరించగా, పలువురు విద్యార్థులు ఉపాధ్యాయులుగా వ్యవహరించారు. విద్యార్థుల వేషధారణ, వారి బోధన ఉపాధ్యాయులతో పాటు తల్లిదండ్రులను విశేషంగా ఆకర్షించాయి. అనంతరం అత్యంత ప్రతిభను కనబర్చిన విద్యార్థులందరికీ బహుమతులు ప్రదానం చేశారు. తిరుగుడు మల్లికార్జున్ మాట్లాడుతూ ప్రతి విద్యార్థి జీవితంలో ఉపాధ్యాయులు కీలకపాత్ర పోషిస్తారని, ఉపాధ్యాయుడు ప్రతి పిల్లవాడిని అర్థం చేసుకొని తరచూ వారిని ప్రేరేపిస్తూ వారిలో అంతర్గతంగా దాగున్న సృజనాత్మకతను వెలికి తీసే ప్రయత్నం చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయ బృందం పాల్గొన్నారు.



కాంగ్రెస్ హామీలను అమలు చేయాలని వినతి

నవతెలంగాణ-ఆలేరుటౌన్

కాంగ్రెస్ 420 హామీలను అమలు చేయాలని కోరుతూ మండలంలోని కొలనుపాక గ్రామంలో బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు గంగుల శ్రీనివాస్ ఆధ్వర్యంలో శుక్రవారం మహాత్మా గాంధీ వర్ధంతి సందర్భంగా ఆయన విగ్రహానికి పూలమాలలేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వృద్ధులకు రూ.4వేలు, వికలాంగులకు రూ.6000 పింఛన్, రైతురుణమాఫీ, రైతు భరోసా, రేషన్‌కార్డులు, ఇందిరమ్మ ఇండ్లు వంటివి వెంటనే అమలు చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ కొలనుపాక గ్రామ శాఖ అధ్యక్షులు జంగస్వామి, లక్ష్మీ ప్రసాద్‌రెడ్డి, బక్క రాంప్రసాద్, మహేందర్‌రెడ్డి, రాజబోయిన కొండల్, బైరి కాలెందర్, బాశెట్టి రాజు పాల్గొన్నారు.



ఎక్సైజ్ సూపరింటెండెంట్ సైదులుకు సన్మానం

నవతెలంగాణ-ఆలేరుటౌన్

యాదాద్రి భువనగిరి జిల్లా ఎక్సైజ్ సూపరింటెండెంట్ సెగ్గెం సైదులు ఉదోగ్య విరమణ సందర్భంగా శుక్రవారం ఆ దంపతులను బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు పుట్ట మల్లేష్‌గౌడ్ శాలువాతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో జూకంటి ఉప్పలయ్య, ఎండి గోరె మియా, వినయ్, ఫయాజ్ పాల్గొన్నారు.



నిందితులపై అట్రాసిటీ కేసు పెట్టడంతో పాటు అరెస్టు చేయాలి

● కేవీపీఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి తప్పెట్ల స్కైలాబ్‌బాబు

నవతెలంగాణ-భువనగిరి కలెక్టరేట్



దళితులపై, పేదలపై దాడులు జరిగినా, హత్యలు, లైంగికదాడులు జరిగినా, వారి భూములు గుంజుకున్నా, చివరికి వారి శ్మశానవాటికలను ఆక్రమించుకున్నా పోలీసు యంత్రాంగానికి, అధికారులకు, పాలకు పట్టదా అని, వెంటనే ఎస్సీ, ఎస్టీ అట్రాసిటి కేసులు నమోదు చేయాలని కేవీపీఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి తప్పెట్ల స్కైలాబ్‌బాబు ప్రశ్నించారు. దళితుల, పేదల గోరీలు కూల్చి 25 రోజులు గడుస్తున్నా ఎందుకు ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కేసు నమోదు చేయడం లేదని పోలీసులను ప్రశ్నించారు. శుక్రవారం యాదాద్రిభువనగిరి జిల్లా భువనగిరి మండలపరిధిలోని తుక్కాపురం గ్రామంలో అక్రమంగా కూల్చిన గోరీలను ఆ సంఘం జిల్లా కమిటీ ఆధ్వర్యంలో గ్రామ ప్రజలు, బాధిత కుటుంబాలతో కలిసి పరిశీలన చేశారు. అనంతరం ఆ గ్రామంలో నిర్వహించిన రౌండ్ టేబుల్ సమావేశంలో ఆయన మాట్లాడుతూ తుక్కాపురం గ్రామంలోని సర్వే నెం.113లో 1- 20 గుంటల భూమిలో గ్రామం ఏర్పడ్డ నుండి గ్రామంలో ఎవరు చనిపోయినా ప్రధానంగా దళితులు చనిపోతే ఆ భూమిలో బొందలు పెట్టడం, కాల్చడం చేసిన తర్వాత ఆర్థిక స్తోమతను బట్టి గోరీలు కూడా నిర్మాణం చేసుకున్నారని తెలిపారు. నాటి నుండి నేటి వరకు ఆ భూమి శ్మశానవాటిక అనే పేరుతోనే ఎవరు ఆ భూమి మీదికి రాలేదన్నారు. నేడు భూముల ధరలు పెరగగానే ఆ భూమిని ఆక్రమించుకోవడానికి శ్మశానవాటిక పక్కనే భూమి కలిగిన కంతం దయాకర్, కంతం దినేష్ కుట్రపూరితంగా రాత్రికి రాత్రి జేసీబీలతో మొత్తం గోరీలను, బొందలను తవ్వి అతి దారుణంగా వాటన్నింటినీ బాయి బొందలో పోసి పూడ్చడం దారుణమని ఆవేదన వ్యక్తం చేశారు. అనేకమంది తమ తల్లిదండ్రులు, తాత, ముత్తాతల ఆనవాలను లేకుండా చేశారని ఆవేదన చెందుతుంటే గ్రామ ప్రజలందరి సమస్యగా భావించి అధికారులు, పోలీసులు వారికి అండగా ఉండకుండా నిందితులను కాపాడుతున్నారని విమర్శించారు. ఒక దళితుని అవమానపరిచినా, తిట్టినా, తమ కుటుంబాలకు సంబంధించి గోరీలను తొలగించినా, అందులోకి లోకి రాకుండా అడ్డుకున్నా ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ చట్టాన్ని నమోదు చేయాలని భువనగిరి రూరల్ సీఐకి తెలియకపోవడం చాలా దారుణమన్నారు. ఇప్పటికైనా కలెక్టర్, డీసీపీ సంబంధించిన అధికారులు ఆ గ్రామాన్ని సందర్శించి గోరీలను కూల కొట్టిన నిందితులపై చర్యలు తీసుకొని ఆ శ్మశానవాటిక భూమి చుట్టూ కడీలు పాతి, చుట్టూ ఫెన్సింగ్ ఏర్పాటు చేసి, శ్మశానవాటికకు రక్షణ కల్పించాలని డిమాండ్ చేశారు. లేనిచో భవిష్యత్తులో జరిగే పరిణామాలకు ప్రభుత్వమే పూర్తి బాధ్యత వహించాల్సి వస్తుందని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఆ సంఘం రాష్ట్ర మాజీ అధ్యక్షులు కొండమడుగు నర్సింహ, జిల్లా అధ్యక్ష కార్యదర్శులు దుబ్బ లింగం, అన్నంపట్ల కృష్ణ, జిల్లా సహాయకార్యదర్శి గ్యార అశోక్, బీఆర్ఎస్ మండలఅధ్యక్షులు జనగాం పాండు, మాజీ సర్పంచులు నోముల మహేందర్‌రెడ్డి, పుట్ట వీరేశం, మాజీ ఎంపీటీసీ రాసాల మల్లేశం, నల్లమాస సత్యనారాయణ, యూత్ కాంగ్రెస్ జిల్లా ప్రధాన కార్యదర్శి ఏడుమేకల మహేష్, జనగాంమహేష్, రత్నపురం వెంకటేష్, నల్లమాసురవి, భువనగిరినగేష్, రాచకొండపాండు, కొల్లోజు వెంకటాచారి, వడ్లకొండ సుధాకర్‌రెడ్డి, రత్నపురం శ్రీనివాస్, జనగాంఅశోక్, పుట్టకృష్ణ, కోళ్ల ఉప్పలయ్య, నల్లమాస్ లక్ష్మమ్మ, గోపగోని కళమ్మ, రాసాల నీలమ్మ, నల్లమాస అండమ్మ, ఏదునూరి చంద్రపాల్, ఎదునూరి వెంకయ్య, ఏదునూరి రవి, జనగాం నరేష్, జనగాం రవి, జనగాం యాదయ్య లు పాల్గొన్నారు.

రైతులకు రెండునెలల పెండింగ్ పాలబిల్లులు చెల్లించాలి

● రైతు సంఘం జిల్లా అధ్యక్షుడు మేక అశోక్‌రెడ్డి

నవతెలంగాణ-రామన్నపేట



రంగారెడ్డి-నల్లగొండ మదర్‌డెయిరీ పాల రైతులకు రావాల్సిన పెండింగ్ పాలబిల్లులను వెంటనే విడుదల చేసి పాడి రైతులను ఆదుకోవాలని రైతు సంఘం జిల్లా అధ్యక్షులు మేక అశోక్‌రెడ్డి డిమాండ్ చేశారు. స్థానిక సీపీఐ(ఎం) మండల కార్యాలయంలో శుక్రవారం పాడి రైతుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 1986 నుండి రంగారెడ్డి-నల్లగొండ పాల ఉత్పత్తిదారులకు సేవలందిస్తూ రైతుల కృషితో దినదినం లాభాలబాటలో నడుస్తూ 24 చిల్లింగ్‌కేంద్రాలు, 422సొసైటీలు, 50 వేల రైతుకుటుంబాలతో రోజుకు లక్షా పదిహేను వేల లీటర్ల పాలు సేకరిస్తున్నారన్నారు. పాల ఉత్పత్తిరైతులకు ప్రతి15 రోజులకోసారి పాలబిల్లు నికరంగా చెల్లిస్తున్న సంస్థ, పాలకవర్గం నిర్లక్ష్యం మూలంగా రెండునెలలుగా నాలుగు దఫాలుగా రైతులకు ఇవ్వాల్సిన రూ.25 కోట్లను పెండింగ్‌లో పెట్టడంతో పాడి రైతులు తీవ్రంగా ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని తెలిపారు. పాలబిల్లు సకాలంలో రాకపోవడంతో పశువులకు ఫీడ్ కొనలేక, ఇంటి ఖర్చులకు డబ్బులు లేక ప్రయివేట్ వ్యక్తుల వద్ద అప్పులు తెచ్చి పెట్టలేక పాడిపశువులను అమ్ముకునే దుస్థితి ఎదురైందన్నారు. కొంత కాలంనుండి లాభాల్లో వెలుగొంది, భూములు, ఆస్తులను కొనుగోలు చేసిన మదర్‌డెయిరీ ఇప్పుడు ఎందుకు నష్టాల్లో, అప్పుల్లో ఉందో పాలకవర్గం రైతులకు చెప్పాలని డిమాండ్ చేశారు. ఇంతకు ముందు లీటర్‌కు 4రూపాయల ప్రోత్సాహకం ఇస్తామని చెప్పిన ప్రభుత్వం ఒకే దఫా వేసి చేతులు దులుపుకుందని విమర్శించారు. వెంటనే పాడి రైతులకు బకాయి బిల్లులు విడుదల చేసి పశువుల దానాకు, పాడి సంరక్షణకై, మందులు, గడ్డి విత్తనాలకు 50 శాతం సబ్సిడీ ఇచ్చి ఆదుకోవాలన్నారు. గత ప్రభుత్వం నష్టాల్లో ఉన్న విజయ డైరీకి 160కోట్లు ఎలా ఇచ్చిందో అలాగే మదర్‌డెయిరీని ప్రభుత్వం ఆదుకోవాలని కోరారు. ఈ సమావేశంలో ఆ పార్టీ మండల కార్యదర్శి బొడ్డుపల్లి వెంకటేశం, సిరిపురం గ్రామ శాఖ కార్యదర్శి అంబటి మల్లారెడ్డి, పాలసంఘం మాజీ చైర్మెన్ బిట్ల రాంరెడ్డి, ఏళ్ల సంతోష్‌రెడ్డి, మాజీ కార్యదర్శి కూనూరు వెంకటేశం, ఎండీ రషీద్, అవనగంటి స్వామి, పల్లె సత్యం తదితరులు పాల్గొన్నారు.

ఎంపీటీసీ స్థానం కేటాయించాలని వినతి



నవతెలంగాణ-సంస్థాన్‌నారాయణపురం

మండలంలోని రాచకొండ ఎంపీటీసీ పరిధి నుండి నూతనంగా మరొక ఎంపీటీసీ స్థానాన్ని కేటాయించాలని కోరుతూ శుక్రవారం గిరిజనులు ఎంపీడీవో ప్రమోద్‌కుమార్ వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా పలువురు గిరిజనులు మాట్లాడారు. ప్రస్తుతం గుడిమల్కాపురం, మహ్మదాబాద్, రాచకొండ, కడిలబావితండా, తుంబావితండా, వెంకంబావితండా గ్రామ పంచాయతీల పరిధిలో ఒక్కరే ఎంపీటీసీ కొనసాగుతున్నారన్నారు. ఈ ఎంపీటీసీ పరిధిలోని గ్రామాలు 25 కి.మీ విస్తరించి ఉండడంతో ప్రజలకు ఇబ్బంది కలుగు తుందన్నారు. రాచకొండ, కడీలబాతండా, తూంబాయితండా, వెంకంబావితండాలకు నూతనంగా ఎంపీటీసీ స్థానం కేటాయించాలని కోరారు. గతంలో ఉండబడిన ఎంపీటీసీ పరిధిలో గుడిమల్కా పురం, మహమ్మదాబాద్ గ్రామాలను కొనసాగించాలని కోరారు. వినతిపత్రం అందజేసిన వారిలో కాంగ్రెస్ జిల్లా కార్యదర్శి నోముల మాధవరెడ్డి, బాలునాయక్, గోవర్ధన్‌నాయక్, కరంటోత్ రమేష్‌నాయక్, నాయకులు రవీందర్‌నాయక్, కే.ప్రజ్ఞానాయక్, లచ్చునాయక్, నాగరాజు, కే.శ్రీనునాయక్, మోతియానాయక్, రాజునాయక్, గన్నానాయక్, సిద్దునాయక్ తదితరులు ఉన్నారు.

పారిశుధ్య కార్మికులను సన్మానించిన బెస్ట్ సేవా సొసైటీ

● కక్కిరేణిలో మహాత్మాగాంధీ 77వ వర్ధంతి

నవతెలంగాణ-రామన్నపేట



రామన్నపేట మండలంలో కక్కిరేణి గ్రామంలో జాతిపిత మహాత్మాగాంధీ 77వ వర్ధంతిని బెస్ట్ సేవా సొసైటీ ఆధ్వర్యంలో గాంధీ విగ్రహానికి పూలమాలలేసి నివాళులర్పించారు. అనంతరం గ్రామ పారిశుధ్య కార్మికులను ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ జాతిపిత, శాంతి, అహింస, మానవసేవను ఆయుధాలుగా తీసుకుని స్వాతంత్ర్య సమరంలో విజయం సాధించిన త్యాగమూర్తి మన దేశానికి స్వాతంత్ర్యం కోసం పాటుపడిన నాయకుడు గాంధీ అని కొనియాడారు. ఈ కార్యక్రమంలో గ్రామపంచాయతీ సిబ్బంది నరసింహ, కిషన్, రమేష్, కవిత, భిక్షం, యశోద బెస్ట్ గ్రామ పంచాయతీ కార్యదర్శి చంద్రశేఖర్, ఆర్యవైశ్య సంఘం గ్రామ అధ్యక్షులు దాచేపల్లి ఈశ్వరయ్య పాఠశాల ప్రధానోపాధ్యాయులు భీమిడి ఉపేందర్‌జీ, గణేష్, గోపాల్‌రెడ్డి, కృష్ణ, స్వర్ణలత, గ్రామ పెద్దలు కన్నెబోయిన జగన్, బలరాం, సోమేశ్వర్‌రావు, చిల్ల శ్రీను, దాచేపల్లి మల్లయ్య, దేవేందర్, బెస్ట్ సేవా సొసైటీ ఆర్గనైజర్ వేముల సైదులు, అంగన్వాడీ టీచర్స్ ఉమా, యశోద, సుధా, భాషకర్ల నరేందర్‌రెడ్డి, అంకిరెడ్డి యాదయ్య, శివశంకర్ తదితరులు పాల్గొన్నారు.

ఫిబ్రవరి 5న రేవంత్‌రెడ్డి ఇంటి ముట్టడి

నవతెలంగాణ-ఆలేరుటౌన్

ఫిబ్రవరి 5వ తేదీ న ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డిఇంటిని ముట్టడిస్తామని సర్పంచుల ఫోరం మాజీ మండలఅధ్యక్షులు బక్క రాంప్రసాద్ అన్నారు. మండలకేంద్రంలో శుక్రవారం కొలనుపాక, గుండ్లగూడెం మాజీ సర్పంచులు ఆరుట్ల లక్ష్మీప్రసాద్రెడ్డి ఏసిరెడ్డి మహేందర్ రెడ్డిలతో కలిసి ఆయన మాట్లాడారు. గతంలో గ్రామంలో అప్పులు తెచ్చి అభివృద్ధి పనులను నిర్వహించామని, కాంగ్రెస్ ప్రభుత్వం బకాయి బిల్లులను చెల్లిస్తామని మాట ఇచ్చి నేటికీ సంవత్సరం కాలయాపన చేసిందని ఆరోపించారు. బకాయి బిల్లులు ఇవ్వడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. గ్రామంలో పల్లె ప్రకృతివనం, ఇతర అభివృద్ధి పనులు చేసిన సర్పంచులు పూటకు కూడా గడవని పరిస్థితి ఉందన్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం వెంటనే స్పందించి మా బకాయి బిల్లులను చెల్లించాలని కోరారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచులు ఆరుట్ల లక్ష్మీ ప్రసాద్‌రెడ్డి, ఏసిరెడ్డి మహేందర్‌రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.





సివిల్ సప్లై జిల్లా మేనేజర్‌గా హరికృష్ణ

నవతెలంగాణ-భువనగిరి కలెక్టరేట్

యాదాద్రి భువనగిరి జిల్లా సివిల్ సప్లై నూతన మేనేజర్‌గా డి.హరికృష్ణ శుక్రవారం ఉద్యోగ బాధ్యతలు చేపట్టారు. గతంలో ఈయన మెదక్ సివిల్ సప్లై మేనేజర్‌గా పనిచేశారు. ప్రస్తుతం ఇక్కడ పని చేసిన జగదీష్‌కుమార్ మెదక్‌కు బదిలీ అయ్యారు.

రామనందతీర్థ గ్రామీణసంస్థలో ఉచిత శిక్షణ కోర్సులు

నవతెలంగాణ-భూదాన్‌పోచంపల్లి

మండలపరిధిలోని జలాల్‌పూర్ గ్రామ స్వామి రామానంద తీర్థ గ్రామీణసంస్థలు దీన్‌దయాల్ ఉపాధ్యాయ గ్రామీణ కౌశల్య యోజన పథకం కింద గ్రామీణ నిరుద్యోగ యువతీ యువకులకు పలు స్వయంఉపాధి కోర్సులలో ఉచిత శిక్షణ అందిస్తున్నట్లు ఆ సంస్థ చైర్మెన్ కిషోర్ రెడ్డి తెలిపారు. బేసిక్ కంప్యూటర్స్ డాటా ఎంట్రీ ఆపరేటర్ మూడున్నర నెలలు ఇంటర్మీడియట్ పాస్ అకౌంట్స్ అసిస్టెంట్ ట్రాలీ మూడున్నర నెలలు బీకాం పాసు కంప్యూటర్ హార్డ్వేర్ అసిస్టెంట్ మూడున్నర నెలలు ఇంటర్మీడియట్ పాస్ సెల్‌ఫోన్, ఎలక్ట్రానిక్ వస్తువుల రిపేరు నాలుగు నెలలు పదో తరగతి పాస్ ఎలక్ట్రీషన్ డెమోస్టిక్ 5 నెలలు పదో తరగతి పాస్ ఐటిఐ ఉన్న వారికి ప్రాధాన్యత కల్పించబడునని తెలిపారు. సోలార్ సిస్టం ఇన్సులేషన్, సర్వీస్ 4 నెలలు పదవ తరగతి పాస్ ఐటీఐ ఉన్న వారికి ప్రాధాన్యతకల్పించబడునని తెలిపారు. గ్రామీణ ప్రాంతాల నిరుద్యోగ యువతీ యువకులకు మంచి అవకాశం సద్వినియోగం.చేసుకోవాలని కోరారు. 18 నుంచి 30 ఏండ్లు కలిగి ఉండి గ్రామీణ అభ్యర్థులై ఉండాలి చదువు మధ్యలో ఉన్నవారు అర్హులు కారన్నారు. అర్హత కలిగిన వారు స్టడీ సర్టిఫికెట్స్, జిరాక్స్ సెట్ ఆధార్ కార్డు, రేషన్ కార్డు పాస్ ఫొటో ఫిబ్రవరి 3 సంస్థలో హాజరుకావాలన్నారు. మిగతా వివరాలకు ఫోన్ నెంబర్ 913390811, 9133908000, 913390822 సంప్రదించాలన్నారు.



స్టడీ మెటీరియల్ ఆవిష్కరణ

నవతెలంగాణ-ఆలేరుటౌన్

యాదాద్రి భువనగిరి జీవశాస్త్ర ఫోరం రూపొందించిన స్టడీ మెటీరియల్‌ను ఆలేరు మండలంలోని టంగుటూరు గ్రామములోని జెడ్పీహెచ్ఎస్ పాఠశాలలో హెచ్ఎం కొండం రమాదేవి ఆవిష్కరించారు. బుక్ రూపొందించడానికి సహకరించిన ప్రారంభ దాత ముస్కాల రవి కుమార్‌ను అభినందించారు. ఈ స్టడీ మెటీరియల్ పదోతరగతి పరీక్షలలో మంచిఫలితాలు సాధించడానికి 100శాతం రిజల్ట్ సాధించడానికి ఎంతో ఉపయోగకరంగా ఉంటుందని తెలిపారు. విద్యార్థులు శ్రద్ధగా చదవాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు బి. శ్రీనివాస్, ఖాజాఅలీ, వెంకటేశ్, జయశ్రీ, లింగయ్య, విద్యార్థులు పాల్గొన్నారు.



శంకరయ్య దంపతులకు ఘనసన్మానం

నవతెలంగాణ-ఆలేరుటౌన్

హైదరాబాద్ తెలంగాణ భవన్‌లో శుక్రవారం రాష్ట్ర తాజా మాజీ మున్సిపల్ చైర్మెన్లు, వైస్‌చైర్మెన్ల సన్మానోత్సవంలో భాగంగా ఆలేరు మాజీ మున్సిపల్ చైర్మెన్ వస్పరి శంకరయ్యను మాజీ మంత్రి కేటీఆర్, సూర్యాపేట ఎమ్మెల్యే జగదీశ్‌రెడ్డి, మాజీ ప్రభుత్వవిప్ గొంగిడి సునీతమహేందర్‌రెడ్డి శాలువాతో సన్మానించారు. ఆయనకు కేసీఆర్ చిత్రపటాన్ని బహూకరించారు. ఐదేండ్ల పదవికాలాన్ని విజయవంతంగా పూర్తి చేసిన సందర్భంగా, అభినందిస్తూ శుభాకాంక్షలు తెలియజేశారు.



మృతుని కుటుంబానికి ఆర్థికసాయం అందజేత

నవతెలంగాణ-వలిగొండరూరల్

మండలంలోని అరూరుకు చెందిన కాంగ్రెస్ నాయకుడు సుంకిశాల పరమేశ శుక్రవారం వేకువజామున గుండెపోటుతో మృతి చెందారు. అదే గ్రామానికి చెందిన బీజేపీ రాష్ట్ర నాయకులు, పారిశ్రామిక వేత్త సీఎస్.రెడ్డి వారి కుటుంబసభ్యులను పరామర్శించారు. రూ.10 వేల ఆర్థిక సాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో జినుకల దానయ్య, వేముల నరసింహ, బుర్ర నర్సింహ, వేముల రమేష్, బోగారం రామదాసు, గణేషు, రాము, బోగారం యాదయ్య, వెంకటేశం, ఆవుల భిక్షపతి, కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

మున్సిపల్ మాజీ చైర్‌పర్సన్ తోకల చంద్రకళ వెంకన్నకు పదవీ విరమణ శుభాకాంక్షలు తెలిపిన కేటీఆర్

నవతెలంగాణ-చండూరు

మున్సిపల్ మాజీ చైర్ పర్సన్ తోకల చంద్రకళ వెంకన్న ఐదు సంవత్సరాలు పూర్తి చేసుకున్న సందర్భంగా మున్సిపల్ పట్టణంలో ఉత్తమ సేవలు అందించినందుకు గాను శుక్రవారం తెలంగాణ భవనంలో టిఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్, మాజీ మంత్రి గుంత కండ్ల జగదీశ్వర్ రెడ్డి, కి పుష్పగుచ్చాలు, జ్ఞాపిక అందించి, శాలువాతో సన్మానం చేసి పదవీ విరమణ శుభాకాంక్షలు తెలియజేయారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రానున్న రోజుల్లో మరిన్ని పదవులు అనుభవించాలని, ప్రజలకు సేవ చేయాలని ఆకాంక్షించారు. ఈ సన్మాన కార్యక్రమంలోమునుగోడు మాజీ ఎమ్మెల్యే కూసుకుంట్ల ప్రభాకర్ రెడ్డి తో పాటు పార్టీ నేతలు పాల్గొన్నారు.



12 నుంచి 15 వరకు సమ్మక్క సారక్క జాతర

నవతెలంగాణ-పెద్దవూర

ఈ నెల 12 నుంచి 15 వరకు చిన మేడారంగా పిలువబడే నల్గొండ జిల్లా నాగార్జున సాగర్ నియోజకవర్గం పెద్దవూర మండలం నాగార్జున సాగర్ హైదరాబాద్ జాతీయ రహదారి చలకుర్తి గ్రామం పొట్టి చెలిమ క్రాస్ రోడ్డు వద్ద వెలసిన సమ్మక్క సారక్క జాతర అంగ రంగ వైభవంగా జరుగుతుందని ఆలయ అధ్యక్షులు,ధర్మ కర్త గుంజ అంజమ్మ,కార్యదర్శి నాగపురి లక్ష్మి రామస్వామీ,శుక్రవారం తెలిపారు.మన నాగార్జున సాగర్ కృష్ణానది ఒడ్డున సమ్మక్క- సారక్కదేవతామూర్తుల జాతర జరుగుచున్నదని ఈ నెల 12 న సమక్క-సారలమ్మ దేవస్థానం వద్ద అన్నదానం జరుతుందని అన్నారు.కావున ముఖ్యనాయకులు, దాతలు, పెద్దలు,చిన్నలు, యూత్ నాయకులు భక్తజనులందరు అధిక సంఖ్యలో పాల్గొని అమ్మవార్ల ఆశీస్సులను పొంది, జాతరను జయప్రదము చేయగలరని కోరారు.

పెండింగ్‌లో ఉన్న... రూ.8300కోట్ల స్కాలర్‌షిప్, ఫీజురీయింబర్స్‌మెంట్ విడుదల చేయాలి

- రాష్ట్రంలో విద్యాశాఖ మంత్రి కేటాయించాలి
- నూతన విద్యా విధానాన్ని రద్దు చేయాలి
- ఎస్ఎఫ్ఐ రాష్ట్ర కార్యదర్శి తాళ్ళ నాగరాజు

నవతెలంగాణ-భూదాన్‌పోచంపల్లి

రాష్ట్రంలో పెండింగ్‌లో ఉన్న 8300 కోట్లు స్కాలర్‌షిప్‌లు, ఫీజురీయింబర్స్‌మెంట్‌ను వెంటనే విడుదల చేయాలని, కేంద్ర ప్రభుత్వం యూనివర్సిటీలను తొక్కడడానికి యూజీసీ ప్రతిపాదనను తెరలేపిందని, యూజీసీ ప్రతిపాదన వెనక్కి తీసుకోవాలని ఎస్ఎఫ్ఐ రాష్ట్ర కార్యదర్శి తాళ్ళ నాగరాజు కోరారు. శుక్రవారం భూదాన్‌పోచంపల్లి మండలకేంద్రంలో ఎస్ఎఫ్ఐ యాదాద్రి భువనగిరి జిల్లా 5వ మహాసభల సందర్భంగా వేలాది మంది విద్యార్థులతోటి భారీ ప్రదర్శన నిర్వహించారు. బహిరంగ సభ నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర యూనివర్సిటీల పూర్తి అధికారం కేంద్ర ప్రభుత్వం చేతిలోకి వెళుందన్నారు. రాష్ట్ర ప్రభుత్వాల హక్కులను కాలయాపన చెందుతుందని, ఈ ప్రతిపాదనను వెనక్కి తీసుకోవాలని కోరారు. రాష్ట్రంలో విద్యా మంది విద్యాశాఖ మంత్రి లేక విద్యారంగం గాడి తప్పిందని తెలిపారు.స్వాతంత్ర్యం, ప్రజాస్వామ్యం, సోషలిజం లక్ష్యాలు కలిగిన ఎస్ఎఫ్ఐ విద్యార్థుల పక్షాన రాజీలేని పోరాటాలు నిర్వహిస్తుందని పేర్కొన్నారు.విద్యార్థుల సమస్యలపై పోరాడుతున్న ఎస్ఎఫ్ఐ అగ్రగామి సంఘంగా ఉందన్నారు.ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ మాజీ రాష్ట్ర అధ్యక్షులు కల్లూరి మల్లేశం, ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి లావుడియా రాజు, రాష్ట్ర కమిటీ సభ్యురాలు కుక్కుట్ల శివాని జిల్లా ఉపాధ్యక్షులు పల్లె శివకుమార్, వేముల నాగరాజు, కాసుల నరేష్, జిల్లా సహాయ కార్యదర్శి గంగాదేవి సాయినాథ్, జిల్లా కమిటీ సభ్యులు జగన్,శ్రీనివాస్, ఉదయ్ , పవన్, ప్రజాసంఘాల నాయకులు కొండమడుగు నర్సింహ, కోట రామచంద్రారెడ్డి ప్రసాదం విష్ణు,జగన్ , లింగారెడ్డి,మాజీ జిల్లా నాయకులు మధు, శ్రీహరి, అనిల్ ,వికాస్,నందు,విక్రమ్,రాకేష్,సిద్దు తదితరులు పాల్గొన్నారు.



నిత్య కృషీవలుడు మీలా

నవతెలంగాణ-సూర్యాపేట



స్వాతంత్ర్య సమరయోధుడు, శ్రమయేవ జయతే అనే సిద్ధాంతాన్ని నమ్మి సుధాకర్ పీవీసీ పైపుల కంపెనీని స్థాపించి అనతికాలంలోనే పెద్ద పారిశ్రామికవేత్తగా ఎదిగిన మాజీ మున్సిపల్ చైర్మెన్ మీలా సత్యనారాయణ నిత్య కృషీవలుడని పీసీసీ అధికార ప్రతినిధి చకిలం రాజేశ్వరరావు అన్నారు. శుక్రవారం స్థానిక జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో జరిగిన మీలా జయంతి కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. మున్సిపల్ మాజీ ఫ్లోర్ లీడర్ కక్కిరేణి శ్రీనివాస్ మాట్లాడుతూ రెండు సార్లు సూర్యాపేట పట్టణ పురపాలక సంఘం చైర్మన్ గా పనిచేసి, పట్టణ అభివృద్ధికి కృషి చేసిన మీలా ప్రజల మనస్సులో చిరస్థాయిగా నిలిచిపోతారని కొనియాడారు. ఈ కార్యక్రమంలో జిల్లా యువజన కాంగ్రెస్ అధ్యక్షుడు, మాజీ కౌన్సిలర్ ఎలిమినేటి అభినయ్,మాజీ కౌన్సిలర్ రాపర్తి శ్రీను, జిల్లా కాంగ్రెస్ కార్యదర్శులు రుద్రంగి రవి, నాగుల వాసు, సేవదాల్ చీఫ్ ఆలేటి మాణిక్యం, జిల్లా కాంగ్రెస్ నాయకులు గార్లపాటి వెంకట్ రెడ్డి, పందిరి మల్లేష్ గౌడ్, సాజిత్, దంతాల సాయి నవీన్,ఇజ్రార్ అహ్మద్, మధుకర్ రెడ్డి,కృష్ణ రెడ్డి పాల్గొన్నారు.

చిట్టిరకాలు సాగు చేసిన రైతులకు సమస్యలు

నవతెలంగాణ-నేరేడుచర్ల

వరిలో చిట్టిరకాలను సాగు చేస్తున్న రైతుల పొలాలలో ముందస్తుగానే తల్లి కర్రలు, పిల్ల కర్రలు ఈనడం జరుగుతుందని మండలంలోని పెంచికల్ దిన్న గ్రామం రైతుల సమస్యను తెలుసుకున్న మండల వ్యవసాయ అధికారి తెలిపారు. క్షేత్రస్థాయిలో సాగుచేసిన రైతుల పొలాలను శుక్రవారం పరిశీలించి మాట్లాడారు. ఈ సమస్య అధికంగా 110 నుంచి 120 రోజుల పంట కాలం గల వరి పైరు సాగు చేస్తున్నవారు, నవంబర్ నెలలో విత్తనం వేసుకున్న వారికి చలి కారణంగా ఈ సమస్య అధికంగా ఉన్నందున, తక్కువ పంట కాలం గల వరి పైరు చలికి తట్టుకునే స్వభావం ఉండని కారణంగా తల్లి కర్రలు ఈనడం వల్ల ఈ సమస్య వస్తుందని తెలిపారు. చలి తగ్గి ఎండ మంచిగా ఉన్నట్లయితే పొలాలు తొందరగా రికవరీ అయ్యే అవకాశం ఉందన్నారు. విత్తన సమస్య ఏమైనా ఉన్నదా అని తెలియడం కొరకు శాస్త్రవేత్తలు పరిశీలించాలని జిల్లా అధికారులకు నివేదిక పంపడం జరిగినదని, మై సీడ్ కంపెనీ సంబంధించిన చిట్టిరకం విత్తనాలను నాట్లు పెట్టుకున్న రైతులు ఎవరైనా ఈ సమస్యని ఎదురైనట్లయితే వెంటనే వ్యవసాయ శాఖ అధికారులకు, సీడు బిల్లు జిరాక్స్ కాపీ, వివరములు తెలియజేయాలని కోరారు.





జూనియర్ అసిస్టెంట్‌కు ఆత్మీయ సన్మానం

నవతెలంగాణ-మర్రిగూడ

మండల కేంద్రంలోని మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో సంద్ర సర్వయ్య గత కొంతకాలంగా జూనియర్ అసిస్టెంట్ గా విధులు నిర్వహిస్తూ శుక్రవారం పదవి విరమణ పొందిన సందర్భంగా ఎంపీడీవో కార్యాలయంలో మండల ప్రజా పరిషత్ కార్యాలయ సిబ్బంది,ఉపాధి హామీ సిబ్బంది ఆధ్వర్యంలో సంద్ర సర్వయ్య దంపతులను ఘనంగా సన్మానించి జ్ఞాపికను అందజేసి,తమ అనుభవాలను నెమరు వేసుకున్నారు.ఈ కార్యక్రమంలో ఎంపీడీవో మున్నయ్య,సూపర్‌డెంట్ సయ్యద్ యాకూబ్,ఏపీవో రవికుమార్,ఇంచార్జ్ ఎపిఓ వివేక్,టెక్నికల్ అసిస్టెంట్ లు సత్యనారాయణ,శంకర్,ఫీల్డ్ అసిస్టెంట్లు,తదితరులు పాల్గొన్నారు.

బడ్జెట్‌లో వ్యవసాయ అభివృద్ధికి నిధులు పెంచాలి

నవతెలంగాణ-వేములపల్లి



కేంద్ర బడ్జెట్లో వ్యవసాయానికి నిధులు పెంచాలని సీపీఐ(ఎం) మండల కార్యదర్శి పాదూరి శశిధర్ రెడ్డి, రైతు సంఘం జిల్లా కమిటీ సభ్యులు పాల్వాయి రామ్ రెడ్డి అన్నారు. శుక్రవారం మండల కేంద్రంలోని పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ జనాభాలో నూటికి 70 శాతం పైగా ప్రజలు వ్యవసాయం మీద ఆధారపడుతున్నారన్నారు. బడ్జెట్లో నిధులు మాత్రం నామమాత్రంగా కేటాయించుతున్నారని, 2022లో రైతుల ఆదాయం రెట్టింపు చేస్తానని అప్పులు మాత్రం రెండింతలు చేశారన్నారు. కంది, వేరుశనగ, మిర్చి, పత్తి, మొక్కజొన్న ఇతర చిరుధాన్యాలకు ధరలు దారుణంగా పడిపోయి రైతులు అప్పుల పాలవుతున్నారన్నారు. కేంద్ర ప్రభుత్వం ఇచ్చే మద్దతు ధరలను ప్రస్తుత పెరిగిన పెట్టుబడులకు అనుగుణంగా ప్రకటించాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో మాడుగులపల్లి మండల కార్యదర్శి రోండి శ్రీనువాస్, మండల నాయకులు పుట్టల సైదులు, వడ్డగాని సైదులు, ఐతగాని విష్ణు, నారాయణ రెడ్డి, వెంకటేశ్వర్లు, లతీఫ్ తదితరులు పాల్గొన్నారు.

తిరుమలగిరి మున్సిపల్ కమిషనర్‌గా యాదగిరి

నవతెలంగాణ-తిరుమలగిరి



తిరుమలగిరి మున్సిపల్ కమిషనర్‌గా బి.యాదగిరి శుక్రవారం బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మున్సిపాలిటీ అభివృద్ధికి కృషి చేస్తానన్నారు. మున్సిపాలిటీని అన్ని రంగాలలో అభివృద్ధి చేసేందుకు నాయకులు, ప్రజాప్రతినిధులు, సిబ్బంది అందరూ సహకరించాలని కోరారు. అనంతరం మున్సిపాలిటీలో నెలకొన్న సమస్యలను సిబ్బందిని అడిగి తెలుసుకున్నారు. అందరూ బాధ్యతతో పనిచేయాలని అన్నారు.

మున్సిపల్ మాజీ వైస్‌చైర్మెన్ నాగేశ్వరరావుకు సన్మానం

నవతెలంగాణ-హుజూర్ నగర్



హుజూర్‌నగర్ పట్టణ మున్సిపాలిటీ మాజీ వైస్‌చైర్మెన్ జక్కుల నాగేశ్వరరావుకు శుక్రవారం హైదరాబాదులోనే ప్రగతిభవన్లో బీఆర్ఎస్ పార్టీ కార్యనిర్వాహక అధ్యక్షుడు కేటీఆర్ మాజీ మంత్రి జగదీశ్వర్ రెడ్డి సన్మానం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పార్టీ బలోపేతానికి కృషి చేయాలన్నారు. తన పార్టీలో తన పని విధానం గుర్తించి గౌరవించి సన్మానం చేసినందుకు నాగేశ్వరరావు కృతజ్ఞతలు తెలియజేశారు.

హామీల అమలు కోసం 20న చలో హైదరాబాద్

నవ తెలంగాణ నకిరేకల్

కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన హామీలను, వాగ్దానాలను వెంటనే అమలు చేయాలని, 6 గ్యారంటీలతో పాటు ప్రజాస్వామిక హక్కులను పునరుద్ధరణ చేయాలని డిమాండ్ చేస్తూ సీపీఐ (ఎం-ఎల్) న్యూ డెమోక్రసీ ఆధ్వర్యంలో ఫిబ్రవరి 20న వేలాదిమందితో భారీ సభ నిర్వహిస్తున్నట్టు సీపీఐ (ఎం-ఎల్) న్యూడెమోక్రసీ జిల్లా కార్యదర్శి ఇందూరు సాగర్ తెలిపారు. శుక్రవారం నకిరేకల్ పట్టణంలోని యానాల మల్లారెడ్డి స్మారక భవన్ లో పార్టీ, ప్రజాసంఘాల సమావేశం ఏఐకెఎంఎస్ జిల్లా కార్యదర్శి అంబటి చిరంజీవి అధ్యక్షతన జరిగింది. ఈ సందర్భంగా సీపీఐ (ఎం-ఎల్) న్యూడెమోక్రసీ జిల్లా కార్యదర్శి ఇందూరు సాగర్, ఏ.ఐ.కె.ఎం.ఎస్ జిల్లా అధ్యక్షుడు జ్వాల వెంకటేశ్వర్లు పాల్గొని మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి 14 నెలలు గడుస్తున్నా ఒకటి, రెండు వాగ్దానాలు తప్ప అత్యధికం అలాగే ఉన్నాయని అన్నారు. ఈ సభకు అన్ని వర్గాల ప్రజలు, ప్రజాసామికవాదులు అధిక సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో నాయకులు సిలువేరు జానయ్య, బూరుగు సత్తయ్య, బీరెడ్డి సత్తిరెడ్డి, రావుల లింగయ్య, ఏమిరెడ్డి శ్రీనివాస్ రెడ్డి, చెరుకు సైదులు , గజ్జి రవి, పుట్ట సత్తయ్య, అనంత రెడ్డి, అంబటి నర్సయ్య, పిట్టల అనిల్, వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

డ్రైవర్ వందల మంది ప్రాణాలను కాపాడుతారు

నవతెలంగాణ-నేరేడుచర్ల

డాక్టర్ ఆపరేషన్ థియేటర్లో ఒక ప్రాణాన్ని కాపాడితే డ్రైవర్లు వందల మంది ప్రాణాలను కాపాడతారని, అలాంటి డ్రైవర్లు దేవుళ్లతో సమానం అని సూర్యాపేట జిల్లా ఆర్టీఓ సురేష్ రెడ్డి అన్నారు. శుక్రవారం సూర్యాపేట జిల్లా నేరేడుచర్ల మండల కేంద్రంలోని శ్రీవాణి స్కూల్ కరస్పాండెంట్ కొణతం సీతారాంరెడ్డి ఆధ్వర్యంలో జరిగిన రోడ్డు భద్రతా మాసోత్సవాలలో ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. రోడ్డు మీద వెళ్ళేటప్పుడు ద్విచక్ర వాహన దారుడు ఐతే హెల్మెట్ ధరించాలని , కారు లో ప్రయాణించే ప్రయాణికులు తప్పనిసరిగా సీటు బెల్ట్ ధరించాలని అన్నారు. ఇప్పటి వరకు జరిగిన రోడ్డు ప్రమాదాలలో తలకు గాయాలు అయి మరణించిన వారు 80 శాతం ఉన్నారన్నారు. డబ్ల్యూహెచ్ఓ చేసిన సర్వే ప్రకారం 2023-24 సంవత్సరంలో రోడ్డు ప్రమాదాలలో మరణించిన వారి సంఖ్య దాదాపు 1.70వేల ఉందని అన్నారు. అదే విధంగా రోడ్డు ప్రమాదాలు జరగడానికి ఎంతో సమయం పట్టదని, రెప్పపాటు కాలంలోనే రోడ్డు ప్రమాదాలు జరుగుతాయని అన్నారు. ఈ కార్యక్రమంలో మోటర్ వెహికల్ ఇన్స్పెక్టర్స్ జయ ప్రకాష్ రెడ్డి, ఆదిత్య రాజ్ మహ్మద్, అసిస్టెంట్ మోటర్ వెహికల్ ఇన్స్పెక్టర్స్ విక్రమ్ కుమార్, సతీష్ కుమార్, చరణ్ పాల్గొన్నారు.

భక్తిశ్రద్ధలతో కన్యకా పరమేశ్వరి అమ్మవారి శోభాయాత్ర

నవతెలంగాణ-హుజూర్‌నగర్

పట్టణంలోని ఆర్యవైశ్య సంఘం మరియు మహిళా సంఘాల ఆధ్వర్యంలో శుక్రవారం స్థానిక కన్యకాపరమేశ్వరి అమ్మవారి దేవస్థానం నుండి ఇందిరా సెంటర్ వరకు కన్యకా పరమేశ్వరి అమ్మవారి శోభాయాత్రను భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. ఈ సందర్భంగా మహిళలు పసుపు చీరలు ధరించి కోలాటం ప్రదర్శన తోకొనసాగించారు. ఈ కార్యక్రమంలో అధ్యక్షుడు ఓరుగంటి నాగేశ్వరరావు, వర్తక సంఘం అధ్యక్షుడు నీరుమల్ల నరసింహారావు, మాశెట్టి అనంతరాములు, ఆంజనేయ స్వామి దేవస్థానం అధ్యక్షుడు పోలిశెట్టి వెంకటేశ్వర్లు, గెల్లి విద్యాసాగర్, కుక్కడపు కోటేశ్వరరావు, బచ్చు రామారావు, జూలకంటి ఉపేందర్, అశోక్, రమేష్, మహిళా సంఘం అధ్యక్షురాలు వంకాయల పద్మ, ఆరేటి వెంకటలక్ష్మి కరాల పాపారావు, పోలిశెట్టి ఝాన్సీ, రాణి, ప్రవళిక, శోభారాణి, రాజ్యలక్ష్మి, కొండా లీల, ఇందిర పాల్గొన్నారు.

విద్యార్థుల సంఖ్య పెంచే విధంగా కృషి చేయాలి

- టీపీసీసీ రాష్ట్ర కార్యదర్శి జనగామ ఉపేందర్‌రెడ్డి

నవతెలంగాణ-ఆలేరుటౌన్



ఆలేరు ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో విద్యార్థుల సంఖ్య పెరిగేలా అధ్యాపకులు, స్థానికులు కృషి చేయాలని, టీపీసీసీ రాష్ట్ర కార్యదర్శి జనగాం ఉపేందర్‌రెడ్డి తెలిపారు. ఆలేరు మండలకేంద్రంలో శుక్రవారం ప్రభుత్వ డిగ్రీ కళాశాల అధ్యాపకులు, సిబ్బంది కోరిక మేరకు , టేబుళ్లు, కుర్చీలు,ఫర్నీచర్ కొనుగోలు కొరకు రూ.20వేలతన సొంత నిధులు ఆర్థికసాయంగా ఆ కళాశాల ప్రిన్సిపాల్‌కు అందజేశారు.పట్టణానికి చెందిన కటకం హనుమంతరావు తన సొంత నిధులతో కళాశాల బోర్డును ఏర్పాటు చేయించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కళాశాల ఆవరణలో మొక్కల పెంపకం, గ్రీనరీ ఏర్పాటు అత్యవసరమన్నారు. తను ప్రత్యేక దృష్టితో మొక్కలు నాటుతున్నప్పటికీ సంరక్షణపై దృష్టి సారించడం లేదని చెప్పారు.త్వరలోనే ప్రభుత్వ డిగ్రీ కళాశాల ఆవరణలో మెడికల్ క్యాంప్ ఏర్పాటు చేస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో కళాశాల అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

విద్యార్థులకు ఆన్‌లైన్ టాలెంట్ టెస్ట్

నవతెలంగాణ-మునగాల



విద్యార్థుల్లో శాస్త్రీయ ఆలోచనల పెంపుదలకు టాలెంట్ టెస్టులు దోహదం చేస్తాయని మండల విద్యా ధికారి పిడతల వెంకటేశ్వర్లు అన్నారు. శుక్రవారం మునగాలలో ఫోరం ఆఫ్ ఫిజికల్ సైన్స్ టీచర్స్ ఆధ్వర్యంలో మండల స్థాయి టాలెంట్ టెస్ట్ ఆన్‌లైన్ పరీక్ష పత్రాన్ని గూగుల్ ఫామ్ ద్వారా ఆయన ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ డాక్టర్ ఏపీజే అబ్దుల్ కలాం, సివి రామన్ వంటి శాస్త్రవేత్తల కృషి గురించి తెలుసుకొని విద్యార్థులు రేపటి భావి శాస్త్రవేత్తలుగా ఎదగాలని ఆ కాంక్షించారు. మాజీ మండల విద్యాధికారి ఓరుగంటి రవి మాట్లాడుతూ మోడరన్ టెక్నాలజీ ద్వారా ఫిజికల్ సైన్స్ ఉపాధ్యాయులు ఆన్లైన్ విధానంలో పరీక్షలు నిర్వ హించడం అభినందనీయమన్నారు. అనంతరం విజేతలకు బహుమతులు అందించారు. ఈ కార్యక్రమంలోమండల సమన్వయకర్త గోళ్ళ మూడి రమేష్ బాబు, ఫిజిక ల్ సై న్స్ ఫోరం నాయకులు బి.వి. రమేష్ కుమార్, ఉపాధ్యాయులు యాకుబ్ అలీ, సుందరి శ్రీనివాసరావు, భూలక్ష్మి, వెంకటరెడ్డి, వెంకట్ నారాయణ పాల్గొన్నారు.

సోలార్‌పవర్ ప్లాంట్ ప్రాజెక్టుకు స్థల పరిశీలన

నవతెలంగాణ-మర్రిగూడ



మండలంలోని దామెర భీమనపల్లి,మర్రిగూడ, కుదాభ క్షపల్లి, శివన్నగూడ గ్రామాలలో డిఆర్డిఓ పిడి శేఖర్ రెడ్డి,ఇన్చార్జ్ తాసిల్దార్ తారక రామన్ ఆధ్వర్యంలో శుక్రవారం సోలార్ పవర్ ప్లాంట్ ప్రాజెక్టు నిర్మాణానికై స్థల పరిశీలన చేశారు.ఈ కార్యక్రమంలో ఆర్ఐ పాండురంగారెడ్డి,సీనియర్ అసిస్టెంట్ శ్రీను నాయక్,సిబ్బంది మధు,తదితరులు పాల్గొన్నారు.

శుభకార్యంలో .. ఎమ్మెల్యే బాలునాయక్

నవతెలంగాణ- కొండమల్లేపల్లి

కొండమల్లేపల్లి మండలం కొత్త బాయి గ్రామానికి చెందిన మండల ప్రెస్ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షులు ఏరుకొండ రాము, లలితల కూతురు కుమార్తె ఏర్కొండ గోపిక, చరణ్ తేజుల నూతన పట్టు వస్త్రాలంకరణ కార్యక్రమాన్ని శుక్రవారం మండలంలోని విజయలక్ష్మి ఫంక్షన్ హాల్ నిర్వహించగా ముఖ్య అతిథులుగా దేవరకొండ ఎమ్మెల్యే నేనావత్ బాలు నాయక్ హాజరై చిన్నారులపై అక్షంతలు వేసి ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో పిఎసిఎస్ చైర్మన్ దూదిపాల వేణుధర్ రెడ్డి, జిల్లా పార్లమెంట్ కోఆర్డినేటర్ ఎమ్మే సిరాజ్ ఖాన్, మాజీ వైస్ ఎంపీపీ కాసర్ల వెంకటేశ్వర్లు, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు ఊట్కూరి వేమన్ రెడ్డి, కేసాని లింగారెడ్డి, మండల వర్కింగ్ ప్రెసిడెంట్ బొడ్డుపల్లి సైదులు, పసునూరి యుగంధర్ రెడ్డి, మాజీ ఎంపీపీ మేకల శ్రీనివాస్ యాదవ్, మాడుగుల యాదగిరి, మార్కెట్ డైరెక్టర్ సుధాకర్, నీలం శ్రీనివాస్ యాదవ్, రైస్ మిల్ అసోసియేషన్ అధ్యక్షులు వెంకన్న, బొడ్డుపల్లి శంకర్, శ్రీను వివిధ పార్టీల రాజకీయ నాయకులు, అధికారులు, బంధుమిత్రులు తదితరలు పాల్గొన్నారు.



రవితేజ కుటుంబన్ని పరామర్శించిన డాక్టర్ చినుకని శివప్రసాద్

నవతెలంగాణ-చౌటుప్పల్‌రూరల్

చౌటుప్పల్ మండలం కొయ్యలగూడెం గ్రామానికి చెందిన కొయ్యడి రవితేజ గౌడ్ ఇటీవల అమెరికా కాల్పులో మరణించారు. కొయ్యడి రవితేజ కుటుంబన్ని తెలంగాణ హోమియో డాక్టర్స్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షులు, సహస్ర ఫౌండేషన్ చైర్మెన్ డాక్టర్ చినుకని శివప్రసాద్ శుక్రవారం పరామర్శించారు.ఈ సందర్భంగా డాక్టర్ శివప్రసాద్ వారి కుటుంబసభ్యులతో మాట్లాడుతూ ధైర్యాన్ని నింపి నిరంతరం సహస్ర ఫౌండేషన్ అండగా ఉంటుందని తెలిపారు.ఆరోగ్య సమస్యల దృష్ట్యా హోమియో మందులు రవితేజగౌడ్ తండ్రికి అందజేశారు.ఈ కార్యక్రమంలో అధ్యక్షులు చినుకని యువరాజు,బండ శేఖర్,అంతటి నరేష్ తదితరులు పాల్గొన్నారు.

శివకుమార్‌కు సన్మానం

నవతెలంగాణ-చండూరు

స్థానిక తహసీల్దార్ కార్యాలయంలో గత కొంతకాలంగా సీనియర్ అసిస్టెంట్‌గా శివ కుమార్ విధులు నిర్వర్తించి ఉద్యోగొన్నతపై నల్గొండ ఆర్డీవో కార్యాలయంలో డిప్యూటీ తహసీల్దారుగా శుక్రవారం వెళ్లారు.ఈ సందర్భంగా డిప్యూటీ తహసిల్దార్ నిర్మల దేవి తో పాటు సిబ్బంది ఆయన్ను ఘనంగా సత్కరించారు. ఆయన చేసిన సేవలు కొనియాడారు. ఈ కార్యక్రమంలో శ్రీజన్, బషీర్, నరసింహ, సిబ్బంది పాల్గొన్నారు.

సాంస్కృతిక సారథి ఉద్యోగుల సంఘం జిల్లా టీం లీడర్‌గా శ్రీకాంత్

నవతెలంగాణ-తిరుమలగిరి

తెలంగాణ సాంస్కృతిక సారథి ఉద్యోగుల సంఘం సూర్యాపేట జిల్లా టీం లీడర్‌గా పాలకుర్తి శ్రీకాంత్‌ని జిల్లా కలెక్టర్ కార్యాలయంలో శుక్రవారం సాంస్కృతిక సారథి కళాకారుల ఆధ్వర్యంలో తిరుమలగిరి మండలం గుండెపురి గ్రామానికి చెందిన పాలకుర్తి శ్రీకాంత్‌ను ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది. ఈ సందర్భంగా టీం లీడర్ పాలకుర్తి శ్రీకాంత్ మాట్లాడుతూ తన ఎన్నికకు సహకరించిన సాంస్కృతిక సారథి కళాకారులు ఈర్ల సైదులు, గడ్డం ఉదయ్, కాటి నాగరాజు, డప్పు శంకర్, పాక ఉపేందర్, మేడిపల్లి వేణు, మద్దిరాల మంజుల, సిరిపంగి రాధ, నేమ్మాది స్రవంతి, పోతరాజు శిరీష మరియు సహకరించిన వారందరికీ ధన్యవాదాలు తెలియజేశారు.

నూతన వధూవరులను ఆశీర్వదించిన బుసిరెడ్డి ఫౌండేషన్ చైర్మెన్

నవతెలంగాణ -పెద్దవూర

హైదరాబాద్ లోని,హాయత్ నగర్ ఎస్.వి ఫంక్షన్ హాల్ నందు తిరుమలగిరి సాగర్ మండలం గాత్ తండా గ్రామానికిచెందిన మెగావత్ నంద నాయక్-మాత్రి ఆహ్వానమేరకు వివాహానికి శుక్రవారం బుసిరెడ్డి ఫౌండేషన్ చైర్మన్ బుసిరెడ్డి పాండురంగారెడ్డి హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించారు.ఈ కార్యక్రమంలో తిరుమలగిరి సాగర్ మండలం మాజీ వైస్ ఎంపీపీ యడవల్లి దిలీప్ రెడ్డి, మాజీ పెద్దవూర సర్పంచ్ నడ్డి లింగయ్య యాదవ్,మాజీ వైస్ ఎంపీపీ తిరుమలనాధ గుడి మాజీ చైర్మన్ బుర్రి రామిరెడ్డి, షేక్ ముస్తాఫ, భాషానాయక్,గాత్‌తండా గ్రామస్తులు పాల్గొన్నారు.

షీలా అవిలేనుకు న్యూఢిల్లీ తెలుగు సాహిత్య కళా పీఠం ఆహ్వానం

నవతెలంగాణ-తుంగతుర్తి

మండల పరిధిలోని వెలుగుపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో తెలుగు ఉపాధ్యాయులుగా పనిచేస్తున్న షీలా అవిలేనుకు న్యూఢిల్లీలో జరిగే తెలుగు సాహిత్య సంస్కృతిక కదంబం కార్యక్రమంలో అష్టావధానం సాహితి ప్రక్రియలో పృచ్ఛకునిగా పాల్గొనుటకు ఆహ్వానం అందినట్లు తెలిపారు. ఈ కార్యక్రమం ఫిబ్రవరి 7 నుండి 10 వరకు నిర్వహించే 'తెలుగు సాహిత్య సాంస్కృతిక కదంబం' కార్యక్రమంలో అష్టావధానం సాహితీ ప్రక్రియలో పృచ్ఛకునిగా పాల్గొనడంతో పాటు కవి సమ్మేళనంలో పాల్గొని కవితా గానం చేయనున్నారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు శ్రీమతి ఉషారాణి , తోటి ఉపాధ్యాయ బృందం, మనం వికాస వేదిక అధ్యక్షులు, ప్రముఖ కవి శ్రీ పెద్దిరెడ్డి గణేష్, సాహితీవేత్తలు జి వెంకటేశ్వర్లు, ఎస్ ఎల్ టి ఏ జిల్లా ప్రధాన కార్యదర్శి కే వీరన్న, జే సుధాకర్, కే ప్రభాకర్ అభినందనలు తెలిపారు.

మోతె తహసీల్దారుగా శ్రీకాంత్

నవతెలంగాణ-మోతె

మోతె తహసీల్దార్‌గా శ్రీకాంత్ శుక్రవారం బాధ్యతలు స్వీకరించారు. ఆయన కలెక్టరేట్లో డీఎవోగా పని చేస్తున్నట్లు తెలిసింది. ఇక్కడ పనిచేస్తున్న తహసీల్దార్ సంఘమిత్ర కొన్ని కారణాల వలన సస్పెండ్ అయ్యారు.



బీసీ హాస్టల్‌ను సందర్శించిన తహసీల్దార్

నవతెలంగాణ-తిరుమలగిరి

తిరుమలగిరి మండలంలోని బీసీ హాస్టల్ ను శుక్రవారం అల్పాహార సమయంలో తహసిల్దార్ హరి ప్రసాద్ తనిఖీ నిర్వహించి విద్యార్థులతో కలిసి అల్పాహారం చేసి సంతృప్తి వ్యక్తం చేశారు. విద్యార్థులకు నాణ్యమైన పౌష్టికాహారం కలిగిన భోజనాన్ని అందించాలని వార్డెన్‌కు సూచించారు. ఈ కార్యక్రమంలో హాస్టల్ వార్డెన్ మరియు ఆర్ఐ మగ్గం బాబా పాల్గొన్నారు.

గద్దర్ జయంతి వేడుకలు

నవతెలంగాణ-తుంగతుర్తి

మండల కేంద్రంలోని అంబేద్కర్ విగ్రహం వద్ద తెలంగాణ మలిదశ ఉద్యమకారుల సంఘం ఆధ్వర్యంలో ప్రజాయుద్ధనౌక గద్దర్ జయంతి వేడుకలను శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ఈ మేరకు ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా తెలంగాణ మలిదశ ఉద్యమకారుల సంఘం నాయకులు ఎనగందుల మల్లేష్ నేత, సర్గం మల్లయ్యలు మాట్లాడుతూ తెలంగాణ ఉద్యమంలో తన కాళ్లకు గజ్జెలు కట్టుకొని ఊరూరా తిరుగుతూ ప్రజలను చైతన్యం చేసి అహర్నిశలు కృషి చేశారన్నారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ మలిదశ ఉద్యమకారులు ఎనగందుల సంజీవ, గుడిపాటి కిరణ్, రామ్మూర్తి, చంద్రయ్య, మట్టపల్లి లింగయ్య, కోట రామస్వామి పాల్గొన్నారు.

శ్రీ భవాని శంకర స్వామి ఆలయ కమిటీ ఎన్నిక

నవతెలంగాణ-వలిగొండరూరల్

మండలపరిధిలోని రెడ్లరేపాక గ్రామంలోని శ్రీ భవాని శంకరస్వామి ఆలయ కమిటీని శుక్రవారం ఎన్నుకున్నారు.ఆలయ కమిటీ చైర్మెన్‌గా చెవ్వ భిక్షపతి,వైస్‌చైర్మెన్‌గా ఖమ్మంపాటి రమేష్, డైరెక్టర్లుగా పొన్నం రమేష్, పాల్వంచ గణేష్,కందుల నరేష్,కోమల్ల మచ్చగిరి,దేశ బోయిన మల్లేష్,బోదాసు బాలరాజులను ఎన్నుకున్నారు.ఈ సందర్భం గా చెవ్వ భిక్షపతి మాట్లాడుతూ ఆలయ కమిటీ ఎన్నికకు సహకరించిన వారందరికీ ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీటీసీ నోముల మల్లేష్,మాజీ ఉపసర్పంచ్ కందుల నరేష్,దేశబోయిన సూర్య నారాయణ,జంగం శంకరయ్య, దేశబోయిన బాలస్వామి,పంతంగి కిష్టయ్య, పంతంగిరాజు, దంతూరి రఘునాథం,రావి శ్రీనివాస్ రెడ్డి,బద్దం నర్సింహ, జువ్వగాని సుమన్, సిరికొండ జహంగీర్,కందుల శ్రీను,మహమ్మద్ జానీ, గ్రామస్తులు పాల్గొన్నారు.



నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
నల్లగొండ, సూర్యాపేట
యాదాద్రిభువనగిరి
శనివారం | ఫిబ్రవరి 01, 2025 | www.navatelangana.com

అఖిలభారత యాదవ మహాసభ జిల్లా అధ్యక్షునిగా సైదులు యాదవ్



నవతెలంగాణ-సూర్యాపేట కలెక్టరేట్

అఖిలభారత యాదవ మహాసభ సూర్యాపేట జిల్లా అధ్యక్షుడిగా మర్యాద సైదులు యాదవ్, జిల్లా ప్రధాన కార్యదర్శిగా తూము వెంకన్న యాదవ్‌ని నియమించారు. నియామక పత్రాన్ని శుక్రవారం హైదరాబాద్‌లోని కార్యాలయంలో ఆ సంఘ రాష్ట్ర అధ్యక్షుడు చింతల రవీందర్ యాదవ్, ఆల్ ఇండియా ప్రధాన కార్యదర్శి ఆర్ లక్ష్మణ్ యాదవ్‌లు అందజేశారు. ఈ సందర్భంగా సైదులు యాదవ్ మాట్లాడుతూ జిల్లాలో యాదవ్‌ల సంక్షేమానికి నిరంతరం కృషి చేస్తానన్నారు. ఈ కార్యక్రమంలో అఖిల భారత యాదవ మహాసభ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి లోడంగి గోవర్ధన్ యాదవ్, రాష్ట్ర నాయకులు తండు శ్రీనివాస్ యాదవ్, భయ్యా నారాయణ యాదవ్. పోలబోయిన నర్సయ్య యాదవ్, సుంకర బోయిన శ్రీనివాస్ యాదవ్, వజ్జె వీరయ్య యాదవ్, గోడ్డేటి సైదులు యాదవ్, బుడిగే మల్లేష్ యాదవ్, కోడి లింగయ్య యాదవ్, చింతకాయల జానయ్య యాదవ్, కంచు గట్ల జానయ్య యాదవ్, బడుగుల సైదులు యాదవ్, బోయిని సైదులు యాదవ్, నల్గొండ జిల్లా అధ్యక్షులు ముచ్చర్ల ఏడుకొండల యాదవ్, సోమన బోయిన సుధాకర్ యాదవ్ పాల్గొన్నారు.

గీత కార్మికుని కుటుంబానికి రూ.10 లక్షలు ఎక్స్‌గ్రేషియా ఇవ్వాలి

- సంఘం జిల్లా కార్యదర్శి అంజిబాబు

నవతెలంగాణ-తుంగతుర్తి

ప్రమాదవశాత్తు తాటి చెట్టుపై నుండి పడి మృతి చెందిన తండ రాజయ్య కుటుంబానికి 10 లక్షల ఎక్స్ గ్రేసియా ఇవ్వాలని తెలంగాణ కల్లుగీత కార్మిక సంఘం సూర్యాపేట జిల్లా కార్యదర్శి మడ్డి అంజిబాబు అన్నారు. శుక్రవారం మండల పరిధిలోని అన్నారం గ్రామంలో రాజయ్య మృతి దేహానికి నివాళులర్పించి మాట్లాడారు. జీవనోపాధి కోసం గీత వృత్తిపై ఆధారపడి జీవిస్తున్న పేదరిక కుటుంబాన్ని కార్పొరేషన్ నుండి ఎక్స్ గ్రేషియా చెల్లించాలని, ప్రభుత్వము తక్షణ సహాయము రూ.10 లక్షలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కమిటీ సభ్యులు ఉయ్యాల నగేష్,గీత కార్మిక సంఘం నాయకులు బుర్ర శ్రీనివాస్,సొసైటీ అధ్యక్షులు వెలిశాల వెంకటరత్నం, సంఘం నాయకులు మామిడి సోమయ్య, పులుసు సోమయ్య, బింగి వెంకటేశ్వర్లు, పులుసు యాదగిరి, గుండగాని రాజయ్య తదితరులు పాల్గొన్నారు.

ఆత్మీయ భరోసా.. పేదలకు నిరాశే !

- 2,349 మంది లబ్ధిదారులు గుర్తింపు
- 20 రోజుల ఉపాధి పని నిబంధనతో.. అనర్హులౌతున్న పేదలు

నవతెలంగాణ-మునగాల



ఇందిరమ్మ ఆత్మీయ భరోసా కోసం ఆశపడిన పేదలకు, వ్యవసాయ కూలీలకు నిరాశే మిగిలింది. జాతీయ ఉపాధి హామీ చట్టంలో కూలీ పనులు చేసిన వారినే అర్హులుగా గుర్తించాలని ప్రభుత్వం ఆదేశాలు జారీ చేయటంతో అనేక మంది పేదలు ఈ పథకాని దూరమౌతున్నారు. 2023-24 సంవత్సరంలో కనీసం 20రోజులైనా ఉపాధి కూలి పని చేసి వుంటేనే అర్హులుగా గుర్తిస్తున్నారు. మండలంలోని 22 గ్రామ పంచాయతీలలో 7 వేల 999 కుటుంబాల నుంచి 13 వేల 608 మంది ఉపాధి పనులకు వెళ్ళారు. ఇందులో వివిధ గ్రామాల నుంచి 1నుంచి 14 రోజుల పనికి వెళ్ళిన వారు 1,459 మంది కాగా 15నుంచి 30రోజుల వరకు 2,197మంది పని చేశారు. 31 నుంచి 40రోజుల వరకు 1,244 మంది కూలీ చేశారు. 41రోజు నుంచి 50 రోజుల వరకు 978మంది పనులకు వెళ్ళారు. 51నుంచి 60రోజుల వరకు 568మంది పనిచేశారు. 61 రోజుల నుంచి 70రోజుల వరకు 409మంది ఉపాధి కూలీకి వెళ్ళారు. 71 రోజు నుంచి 80రోజుల వరకు 257మంది పనులు చేశారు. 81 రోజుల నుంచి 99రోజుల వరకు 393 మంది పనులు చేశారు. ఈ పని దినాలను పరిగణనలో తీసుకొని 20 రోజులు పనులు ఎంత మంది చేశారో పరిశీలన చేశారు. ఇందులో 20 రోజుల ఉపాధి పనులు చేసింది 2వేల349మంది మాత్రమే వున్నట్లు లెక్కలు తేల్చారు. గ్రామ గ్రామాన లబ్ధిదారుల పేర్లను చదివి వినిపించారు. లబ్ధిదారుల ఎంపిక సక్రమంగా లేదని గ్రామ సభల్లో పలువురు నాయకులు కూలీలు అభ్యంతరం తెలిపారు. నిజమైన లబ్ధిదారులకు భరోసా దక్కలేదని ప్రజలు ఆరోపిస్తున్నారు. గ్రామాల్లో సక్రమంగా ఉపాధి పనులు కల్పించని కారణంగానే తమకు అన్యాయం జరిగిందని పేదలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. సీనియారిటీ వున్న గుంపులను పనులకు పిలవలేదనే ఆరోపణలు వినవస్తున్నాయి. అర్హులైన వారందరికీ ఆత్మీయ భరోసా అందించే విధంగా అధికారులు చర్యలు తీసుకోవాలని కూలీలు కోరుతున్నారు.

కూలీలకు న్యాయం జరగలేదు: గంధం సైదులు (సామాజిక కార్యకర్త)



ఇందిరమ్మ ఆత్మీయ భరోసా పథకం లో అర్హులైన కూలీలకు న్యా యం జరగలేదని ఆరోపించారు. మండల కేంద్రంలో ముందుగా 559మంది లబ్ధిదారులను గుర్తిం చి అటు తరువాత 330కి తగ్గించ టం ఏమిటని ప్రశ్నించారు.అధికా రుల తప్పిదాల పట్ల ప్రజలు నష్ట పోతున్నారని ఆవేదన వ్యక్తం చే శారు.

అందరికీ పనులు కల్పించాము: ఏపీఓ శైలజ

మండలంలోని అన్ని గ్రామాల్లో పనులు కల్పించాము. పని కోసం దరఖాస్తు చేసుకున్న 15 రోజుల్లోనే పని చూపించామని చెప్పారు. పారదర్శకంగానే ఆత్మీయ భరోసా లబ్ధిదారుల ఎంపిక జరిగిందని తెలిపారు. భరోసాపై ఎమైనా అనుమానాలు వుంటే తమ దృష్టికి తేవాలని ఆమె సూచించారు.

షాపింగ్ మాల్ ప్రారంభం

నవతెలంగాణ-తిరుమలగిరి



తిరుమలగిరి మండల కేంద్రం మోత్కూరు రోడ్డులో నూతనంగా ఏర్పాటు చేసిన వి షాపింగ్ మాల్‌ను శుక్రవారం చార్టెడ్ అకౌంటెంట్ సామిశెట్టి ప్రశాంత్ ప్రారంభించారు. వీరికి షాపింగ్ మాల్ యాజమాన్యం ఉమా ఆంజనేయులు ఘనస్వాగతం పలికి సన్మానించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అందరికీ అందుబాటులో ఉండే విధంగా సరసమైన ధరల్లో ఈ షాపింగ్ మాల్ ప్రారంభించడం మండల ప్రజలకు చాలా సంతోషకరం అని అన్నారు. మహిళలు మరియు పిల్లల కోసం వేరువేరు విస్తృతమైన వస్త్రాలు, డిజైన్లు ఈ షాపింగ్ మాల్‌లో అందుబాటులో ఉన్నాయని అన్నారు. ఈ కార్యక్రమంలో పిఏసిఎస్ చైర్మన్ పాలెపు చంద్రశేఖర్, బజ్జూరి వెంకటరమణ, బుక్క సత్యనారాయణ, పసుపాటి సత్యనారాయణ, నాగయ్య, మరియు, వినియోగదారులు, షాపింగ్ మాల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

సోమప్ప జాతర ప్రసాద విక్రయ వేలం పాట

నవతెలంగాణ-నేరేడుచర్ల

శ్రీ సోమప్ప సోమేశ్వర స్వామి దేవాలయంలో శుక్రవారం జరిగినటువంటి వేలం పాటలు ముగిసాయి. లడ్డు పాట గడ్డం శ్రీనివాస్ రెడ్డి రూ.85 వేలు, కొబ్బరికాయలు సిహెచ్ ఉపేందర్ 1,05000 వేలం పాటలో వీరు దక్కించుకున్నారు. పర్యవేక్షణ అధికారిగా ఎన్.శంబి రెడ్డి, ఈవో దేవాలయం మేనేజర్ మృత్యుంజయ శాస్త్రి, ఆలయ చైర్మన్ చిత్తనూరు సత్యనారాయణ , వైస్ చైర్మన్ లోడంగి లక్ష్మయ్య డైరెక్టర్లు పెండం సైదులు, పగిడిమర్రి రాములు మరియు మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు కొణతం చిన్న వెంకటరెడ్డి, సోమవారం ముఖ్య నాయకులు ఎస్కే రహీం గ్రామ శాఖ అధ్యక్షుడు ప్రవీణ్, అజయ్ మండల ప్రధాన కార్యదర్శి సంజీవరెడ్డి , కృష్ణారావు, వెంకయ్య, సైదులు, గోవర్ధన్, రవి, సోందు, భుజంగరావు, అజిత్, కరుణాకర్, మన్నయ్య, శ్రీను, రంగప్ప, శ్రీనివాసు పాల్గొన్నారు.

మంచి నీటి ఇబ్బందులు తొలగించాలి

నవతెలంగాణ-మునగాల

మండల పరధిలోని రేపాల గ్రామంలో నెలకొన్న మంచినీటి ఇబ్బందులు తొలగించాలని సీపీఐ(ఎం) గ్రామ శాఖ కార్యదర్శి ఎర్ర వెంకటే శ్వర్లు కోరారు. శుక్రవారం పార్టీ ఆధ్వర్యంలో గ్రామ పంచాయతీ కార్యదర్శి బ్రహ్మారెడ్డికి వినతిపత్రం అందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామంలో గత నాలుగు రోజులుగా నీళ్ల రాక ప్రజలు ఇబ్బంది పడుతున్నారని గుర్తుచేశారు. ఎస్సీ కాలనీలో నీళ్ళు లేక కాలనీ ప్రజలు తీవ్ర ఇంబ్బందులు పడుతున్నారన్నారు. సంబంధిత అధికారులు స్పందించి మంచినీటి సమస్యను పరిష్కరించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ఉపాధ్యక్షులు సోమపంగు జానయ్య, పార్టీ మునగాల మండల కమిటీ సభ్యులు తుమ్మ సతీష్, సీఐటీయూ జిల్లా కమిటీ సభ్యులు గంట వెంకటేశ్వర్లు, పార్టీ సభ్యుడు పొనుగోటి నాగరాజు, డీవైఎఫ్ఐ మండల కమిటీ సభ్యులు పొనుగోటి సాయి, గ్రామస్తులు పాల్గొన్నారు.

వినియోగదారులకు మెరుగైన సేవలందించాలి

- మాజీ ఫ్లోర్ లీడర్ కక్కిరేణి శ్రీనివాస్

నవతెలంగాణ-సూర్యాపేట



వినియోగదారులకు మెరుగైన సేవలు అందించాలని, నాణ్యమైన బ్రాండెడ్ దుస్తుల అమ్మకం ద్వారా మంచి పేరు సంపాదించాలని మున్సిపల్ మాజీ ఫ్లోర్ లీడర్ కక్కిరేణి శ్రీనివాస్ అన్నారు. శుక్రవారం స్థానిక 44వ వార్డులోని కొత్త బస్టాండ్ సమీపంలో ఏర్పాటు చేసిన ఆర్ లియన్ న్యూ ట్రెండ్స్ వస్త్ర దుకాణాన్ని అయన ప్రారంభించి మాట్లాడారు. నిత్యం రద్దిగా వుండే ఎంజి రోడ్‌లో యువత, పిల్లల కోసం ఆధునిక బ్రాండెడ్ షోరూం ప్రారంభించడం హర్షణీయమని అన్నారు. టౌన్ ఎస్సై ఆంజనేయులు మాట్లాడుతూ షోరూం యజమానులు వ్యాపారంలో అంచెలంచెలుగా ఎదగాలన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ కౌన్సిలర్ ఎడ్ల వీరమల్లు గంగా భవాని, దుకాణ యజమానులు అక్కినపల్లి జానకిరాం, బత్తుల సుభాషిణి రెడ్డి, రేపాల సుధీర్ రెడ్డి, రేపాల దేవేందర్ రెడ్డి, ఎల్గూరి వెంకటేశం గౌడ్, కొప్పుల రాంరెడ్డి, జంగిలి సైదులు తదితరులు పాల్గొన్నారు.

నీళ్లు లేని బావిలో నక్క

నవతెలంగాణ-చౌటుప్పల్‌రూరల్

చౌటుప్పల్ మండలం రెడ్డిబావి గ్రామంలో నీళ్లు లేని బావిలో నక్క పడింది. శుక్రవారం నక్కను చూసేందుకు గ్రామంలోని ప్రజలు బావి దగ్గరకు వెళ్లి చూస్తున్నారు.గ్రామంలో ఎక్కడ అడవి లేకపోయినా నక్క ఎక్కడ నుండి వచ్చిందని స్థానికులు అనుకుంటున్నారు.ఈమధ్య గ్రామాల్లోకి అడవి జంతువులు వస్తున్న సంఘటనలు చోటు చేసుకుంటున్నాయి.నక్కను బావిలో నుండి తీయడానికి గ్రామస్తులు ప్రయత్నిస్తున్నారు.స్థానిక ఫారెస్ట్ అధికారులకు గ్రామస్తులు సమాచారం ఇచ్చారు.

దాసరి సాయిలు మృతికి నివాళి

నవ తెలంగాణ- నకిరేకల్

కట్టంగూరు మండలం మల్లారం గ్రామంలో కాంగ్రెస్ పార్టీ కార్యకర్త దాసరి సాయిలు మృతి చెందగా కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు దైద రవీందర్ ఆయన మృతదేహంపై కాంగ్రెస్ జెండా కప్పి పూలమాలవేసి నివాళులర్పించి దాన సంస్కారాలకు ఆర్థిక సాయం అందజేశారు. కార్యక్రమంలో బ్లాక్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు గార్లపాటి రవీందర్ రెడ్డి, మాజీ ఎంపిటిసి శ్రీనివాసరెడ్డి, కట్టంగూరు గ్రామ శాఖ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు చెరుకు యాదగిరి శేఖర్ రెడ్డి, మోహన్ రెడ్డి, అబ్బగోని శ్రీను, నాగేష్, సైదులు, రాములు, నాగరాజు, నరేందర్, సైదులు, పెద్ద రాములు, రామ లచ్చయ్య, ఎల్లయ్య, సిద్దు, శివకుమార్, భరత్ ,అజయ్, సైదులు పాల్గొన్నారు.

ఎంపీటీసీ స్థానాలపై అభ్యంతరాల స్వీకరణ

నవతెలంగాణ-మర్రిగూడ

గట్టుప్పల్ మండలం ఏర్పాటుకు ముందు మండలంలో 11 ఎంపీటీసీ స్థానాలు ఉన్నాయి.గట్టుప్పల్ మండలం ఏర్పాటైన తర్వాత నామాపురం,అంతంపేట గ్రామపంచాయతీలు గట్టుపల్ మండలం క్రిందికి వెళ్లాయని,ప్రస్తుతం మండలంలో తొమ్మిది ఎంపిటిసి స్థానాలు ఉన్నాయని దీనిపై మండల ప్రజలకు అభ్యంతరాలు ఉంటే ఎంపీడీవో కు తెలియపరచాలని,ఎంపిటిసి స్థానాల ఏర్పాటు పై మండల ప్రజల నుండి అభ్యంతరాలను స్వీకరిస్తున్నట్లు ఎంపీడీవో మున్నయ్య శుక్రవారం ఒక ప్రకటనలో తెలియజేశారు.

ఇంజనీరింగ్ లో ఉపాధి అవకాశాలపై విద్యార్థులకు అవగాహన

నవతెలంగాణ-నార్కట్‌పల్లి

మహాత్మా గాంధీ విశ్వవిద్యాలయం ఇంజనీరింగ్ కళాశాల ఆధ్వర్యంలో శుక్రవారం ఏర్పాటుచేసిన సమావేశంలోఇంజనీరింగ్ లో ఉపాధి అవకాశాలపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఐఐఎస్సి ఇండియన్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ సైన్స్ బెంగళూరు అధ్యాపకులు డా గోపాల్ హెగ్డే మాట్లాడుతూ ఆప్టికల్ ఫైబర్ సెన్సార్, ఆప్టికల్ ఫైబర్ కమ్యూనికేషన్స్ సోలార్ సేల్స్, లైడార్, వంటి అధునాతన ఉత్పత్తుల వినియోగంపై అవగాహన ,ఆయా రంగాల్లో ఉపాధి అవకాశాలను విద్యార్థులకు వివరించారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ సిహెచ్ సుధారాణి, డా హరీష్ కుమార్, డా ఎం జయంతి,కే మౌనిక, వై నాగరాజు, అవినాష్ బాబు, కె మౌనిక, హుమా అఫ్రిన్, రాజేశ్వరి, స్వర్ణలత, లావణ్య, రంగారెడ్డి విద్యార్థులు పాల్గొన్నారు.

గురుకుల కళాశాలలో లెప్రసీపై అవగాహన

నవ తెలంగాణ-దామరచర్ల

మండల కేంద్రంలో ని గిరిజన బాలికల జూనియర్ కళాశాల లో లెప్రసీ వ్యాధి గురించి శుక్రవారం అవగాహన కార్యక్రమం నిర్వహించారు .ఈ సందర్భంగా డివిజన్ హెల్త్ ఎడ్యుకేటర్ సత్యనారాయణ రెడ్డి మాట్లాడుతూ దీనిని తొలి దశ లోనే గుర్తించి చికిత్స తీసుకోవడం ద్వారా నిర్మూలించవచ్చునని తెలిపారు. వైద్యాధికారి నాగేశ్వర్ రావు మాట్లాడుతూ దామరచర్ల ఆరోగ్య కేంద్రం యందు ఈ వ్యాధికి మందులు అందుబాటులో ఉన్నాయని , వ్యాధి లక్షణాలు కనబడిన వెంటనే ఆరోగ్య కేంద్రమునకు రావాలని చెప్పారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ స్వరూప , వైస్ ప్రిన్సిపాల్ అరుణ , ఇతర అధ్యాపకులు వరమ్మ , హెల్త్ స్టాఫ్ మహేందర్ రెడ్డి, వెంకన్న పాల్గొన్నారు.

ఘనంగా వాసవి మాత ఆత్మార్పణ దినోత్సవ వేడుకలు

నవతెలంగాణ నకిరేకల్

నకిరేకల్ పట్టణంలోని శ్రీ వాసవి మాత దేవాలయంలో అమ్మవారి ఆత్మార్పణ దినోత్సవ వేడుకలను శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయంలో ప్రత్యేక పూజలు, అమ్మవారికి ఒడిబియ్యం తదితర పూజా కార్యక్రమాలను నిర్వహించారు. కార్యక్రమంలో ఆలయ నిర్వాహకులు బ్రహ్మదేవర పద్మ కృష్ణమూర్తి, ఆర్యవైశ్య సంఘం ప్రతినిధులు బ్రహ్మదేవర నరసింహారావు, రామ్మోహన్ రావు , వీర్లపాటి నరసింహ, లక్ష్మణ్ బాబు, బోనగిరి వెంకన్న, రమేష్, రామకృష్ణ, శోభ, లావణ్య, లక్ష్మి అనిత పాల్గొన్నారు.

మల్లయ్య కుటుంబానికి అండగా కాంగ్రెస్ మండల నాయకులు

నవతెలంగాణ- శాలిగౌరారం

శాలిగౌరారం మండలం ఉప్పలంచ గ్రామంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు ఉప్పలంచ మాజీ సర్పంచ్ బండారు మల్లయ్య కుటుంబాన్ని శుక్రవారం ఆ పార్టీ జిల్లా ఉపాధ్యక్షులు అన్నెబోయిన సుధాకర్ పరామర్శించారు. ఆ పార్టీ మండల నాయకులు సహచరుల ఆపన్న హస్తం అనే వాట్సాప్ గ్రూపు ద్వారా తమ వంతుగా జమ చేసిన రూ. 55,000ఆర్థిక సహాయాన్ని నేడు వారి కుటుంబ సభ్యులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో మాజీ వైస్ ఎంపీపీ భూపతి అంజయ్య,రామాంజపురం మాజీ సర్పంచ్ సామ చంద్రారెడ్డి,ఇటుకులపాడు మాజీ సర్పంచ్ అల్లి సైదులు,జిల్లా నాయకులు పెరుమాండ్ల నరేష్ మార్కెట్ కమిటీ డైరెక్టర్లు బోడ దానయ్య,పడాల రమేష్‌అడ్లూరు కంటెస్టెడ్ యంపిటీసి గరిగంటి శంకర్,జాలోనిగూడెం గ్రామ శాఖ అధ్యక్షులు బంటు బీరప్ప,మండల నాయకులు కడారి అంజయ్య,బంటు ఐలయ్య, ఉషాన్, యూత్ కాంగ్రెస్ నాయకులు దామోదర్ పాల్గొన్నారు.

కుల దురహంకార హత్యలను ఖండించాలి

నవతెలంగాణ- మిర్యాలగూడ రూరల్



కుల దురహంకార హత్యలను ప్రతి ఒక్కరూ ముక్తకంఠంతో ఖండించాలని దళిత హక్కుల పోరాట సమితి రాష్ట్ర కౌన్సిల్ సభ్యుడు వలపట్ల వెంకన్న డిమాండ్ చేశారు. ఈనెల 26న సూర్యాపేటలో హత్యకు గురైన వడ్లకొండ కృష్ణ మృతి పట్ల శుక్రవారం కార్యాలయంలో ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి హత్యను ఖండిస్తూ సంతాపం తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పరువు హత్యకు పాల్పడిన దుండగులకు కఠిన శిక్షలు అమలు జరపాలని అన్నారు. దేశంలో దళితులపై దాడులు. అవమానాలు. అత్యాచారాలు నిత్య కృత్యమయాయని ఆవేదన వ్యక్తం చేశారు. భవిష్యత్తులో ఇలాంటి సంఘటనలు పునరావతం కాకుండా పాలక ప్రభుత్వాలు పటిష్టమైన చర్యలు చేపట్టాలన్నారు. కార్యక్రమంలో పట్టణ అధ్యక్షుడు అందుగుల సైదులు, వి.సుధాకర్, కొండేటి అశోక్, విజయకుమార్ పాల్గొన్నారు.

ప్రజాసమస్యల పరిష్కార వేదిక ఆలేరు ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం

- ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య

నవతెలంగాణ-ఆలేరుటౌన్



కాంగ్రెస్ పాలన చేపట్టి 2025 జనవరి నెల పూర్తి కావడంతో 13 నెలల కాలం పూర్తవుతుంది. అదేవిధంగా నియోజకవర్గంలో 8 మండలాలలో పేరుకుపోయాయిన ప్రజాసమస్యలను త్వరత్వగతిన ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య పరిష్కరించాలి ఉంది.గ్రామపంచాయతీ ఎన్నికలు సమీపిస్తుండడంతో ప్రజా వ్యతిరేకత అనే పదానికి తావివ్వకుండా,ఆలేరు పట్టణంలోని ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయం ప్రజా సమస్యల పరిష్కారానికి వేదిక కానుంది.ఆ దిశగా రాష్ట్ర ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే బీర్ల అయిలయ్య ప్రజల సమస్యలని పరిష్కరించేదుకు దిశగా ప్రత్యేక దృష్టి సారించారు. సమస్యలకు సంబంధించిన వినతులను పరిష్కరించేందుకు ప్రత్యేకంగా సమయం కేటాయిస్తున్నారు. కాంగ్రెస్ పార్టీ పాలన ప్రారంభించి సంవత్సర కాలం పూర్తవడంతో, మరింత వేగవంతంగా ప్రజా సమస్యల పరిష్కారంలో చొరవ చూపాల్సిన పరిస్థితి నెలకొంది.నియోజకవర్గంలో ప్రజలు అనేక రకాల సమస్యలతో ఆలేరు ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయానికి వచ్చి సమస్యలు ప్రభుత్వ విప్, అయిలయ్యకు తెలియజేసేందుకు,ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయానికి తరలివస్తున్నారు. జనవరి మాసంలో ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయానికి ఎక్కువ సమయాన్ని కేటాయించేందుకు ఎమ్మెల్యే ఆసక్తి చెబుతున్నారు. సమస్యల గురించి ప్రజలు వినతుల ద్వారా తెలపగా సంబంధించిన అధికారులకు చరవాణి ద్వారా మాట్లాడి అనేక మంది సమస్యలను పరిష్కరించారు.కొంతమంది సహాయం కోరుతూ రాగా వారికి ఆర్థిక సాయం అందజేశారు.ప్రజాపాలనలో ఏ ఒక్కరూ సమస్యలతో బాధపడవద్దని, ఎల్లప్పుడూ తాను ప్రజలకోసమే పని చేస్తానని బీర్ల ఐలయ్య చెబుతున్నారు.

వరి పైర్లను పరిశీలించిన వ్యవసాయ అధికారులు



నవతెలంగాణ-కోదాడ టౌన్

మండల పరిధిలోని రెడ్లకుంట, కూచిపూడి గ్రామ పరిధిలో సాగు చేసిన వరి తక్కువ కాలంలోనే తల్లి కర్ర, పిల్ల కర్రలు ఈనే దశకు వచ్చాయని రైతులు తెలపడంతో శుక్రవారం కోదాడ వ్యవసాయ సహాయ సంచాలకులు ఎల్లయ్య, గడ్డిపల్లి కృషి విజ్ఞాన కేంద్రం శాస్త్రవేత్తలు ఏ.కిరణ్ వరిపైర్లను పరిశీలించారు. ఈ సందర్భంగా రైతులను వివరాలు అడిగి తెలుసుకున్నారు. యాసంగిలో సన్నరకం వరి విత్తనాలు డిసెంబర్ 10వ తేదీలోపు నాట్లు వేయడం, విత్తనాలు చల్లుకోవడం మూలంగానే తల్లి కర్రలు, పిల్ల కర్రలు ఈనుతున్నాయని వివరించారు. వ్యవసాయ శాఖ యూనివర్సిటీ సిఫారసు మేరకు 30-35 కెజీల యూరియా వేసి మరొక ఏడు నుండి పది రోజుల వ్యవధిలో మరొకసారి యూరియా వేసుకున్నట్లయితే నష్టాన్ని అధిగమించవచ్చని సూచించారు. ఈ సందర్భంగా తల్లికర్ర ముందుగా ఈనడానికి గల కారణాలను, నివారణ చర్యలను రైతులకు వివరించారు.ఈ కార్యక్రమంలో కోదాడ మండల వ్యవసాయ అధికారి పాలెం రజనీ, కూచిపూడి, రెడ్ల కుంట రెట్కతులు మల్లెల నిరంజన్, సన్నిధానం శ్రీనివాసులు, మధు పాల్గొన్నారు.

గ్రామంలోకి రావొద్దంటూ ప్రజల ఆందోళన

- మాజీ ఎమ్మెల్యే వైఖరి పట్ల ఆగ్రహం

నవతెలంగాణ-దామరచర్ల



తమ పార్టీ వారితోపాటు, బినామీలను అందలం ఎక్కించిన మాజీ ఎమ్మెల్యే భాస్కరరావు తమ గ్రామంలోకి రావొద్దంటూ దామరచర్ల మండలం తాళ్ళ వీరప్పగూడెం వద్ద గ్రామస్తుల తో కలిసి కాంగ్రెస్ నాయకులు శుక్రవారం రోడ్డుపై ప్ల కార్డులు పట్టుకొని ఆందోళన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మాజీ ఎమ్మెల్యే భాస్కర్ రావు గత పదేండ్లు అధికారంలో ఉండి అధికార దుర్వినియోగానికి పాల్పడ్డట్లు ఆరోపించారు. యాదాద్రి పవర్ ప్లాంట్ నిర్మాణం లో సర్వస్వం కోల్పోయిన తమ నోరుకొట్టి ,వారి పార్టీ నాయకులు , బినామిల జేబులు నింపారని పేర్కొన్నారు.ప్లాంట్ లో బీఆర్ఎస్ నాయకుల తోపాటు బినామీలకే కాంట్రాక్టు పనులు ఇప్పించడం తోపాటు మరి కొందరికి ఉద్యోగ అవకాశాలు కల్పించినట్లు ఆరోపించారు. మాకు ద్రోహం చేసిన ఆయన మా గ్రామానికి రావొద్దని అన్నారు. అయన తోపాటు అనుచరులు చేసిన అవినీతి అక్రమాలపై విచారణ జరపాలని డిమాండ్ చేశారు.

'కాంగ్రెస్ నాయకులను విమర్శించే స్థాయి బీఆర్ఎస్‌కు లేదు'

నవతెలంగాణ-క్లాక్ టవర్

కాంగ్రెస్ నాయకులను విమర్శించే స్థాయి బీఆర్ఎస్‌కు లేదని యువజన కాంగ్రెస్ నియోజకవర్గ అధ్యక్షుడు మామిడి కార్తీక్, పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు గాలి నాగరాజు అన్నారు. శుక్రవారం నల్గొండలోని మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి క్యాంపు కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ మాజీ మున్సిపల్ చైర్మెన్ బుర్రి శ్రీనివాస్ రెడ్డి, పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు గుమ్మల మోహన్ రెడ్డి, వైస్ చైర్మన్ అబ్బగోని రమేష్ గౌడ్ ను విమర్శించే స్థాయి మాజీ చైర్మెన్ సైదిరెడ్డికి లేదన్నారు. మందడి సైదిరెడ్డి మున్సిపల్ చైర్మన్ గా పనిచేసినప్పుడు ఆయనను ఎవరు చైర్మన్ గా గుర్తించలేదని భూపాల్ రెడ్డి డ్రైవర్ గానే గుర్తించారన్నారు. మా కాంగ్రెస్ పార్టీ నాయకులను విమర్శించి బీఆర్ఎస్ పార్టీ నేతలతో మెప్పు పొందాలని చూస్తున్నారని ధ్వజమెత్తారు.ఈ విలేకరుల సమావేశంలో యువజన కాంగ్రెస్ నాయకులు కంచర్ల ఆనంద్ రెడ్డి, పాదం అనిల్ కుమార్, మహమ్మద్ ముజ్జు, కె.వి.ఆర్ సతీష్, బోరిగం రంజిత్ తదితరులు పాల్గొన్నారు.

7న భారీఎత్తున సాంస్కృతిక ప్రదర్శన

- పద్మశ్రీ మంద కృష్ణ మాదిగ

నవతెలంగాణ-భువనగిరి



ప్రపంచంలో ఎక్కడా జరగని సాంస్కృతిక ప్రదర్శన ఫిబ్రవరి 7న హైదరాబాద్‌లో జరగనుందని పద్మశ్రీ మందకృష్ణ మాదిగ అన్నారు. శుక్రవారం యాదాద్రి భువనగిరి జిల్లా సన్నాహక డప్పుల ప్రదర్శన, సభకు ఎమ్మార్పీఎస్ జిల్లా అధ్యక్షులు దుబ్బ రామకృష్ణ మాదిగ అధ్యక్షతన స్థానిక ప్రిన్స్‌చౌరస్తా వద్ద జరిగిన సభకు ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు.మన ఆవేదన- మన గోడు ఈ ప్రభుత్వానికి వినిపించేందుకు లక్షల డప్పులతో సిద్ధం అవుతున్నామన్నారు. గ్రామాలలో, ప్రభుత్వానికి సమాచారం ఇవ్వాలంటే డప్పే ముఖ్యమని లక్షల డప్పుల గుండె చప్పుడు ప్రభుత్వం వింటే మంచిదన్నారు. లేకుంటే భవిష్యత్తును వారే తేల్చుకోవాలన్నారు. హైదరాబాద్ సాంస్కృతిక ప్రదర్శన వచ్చే ప్రతి ఒక్కరు డప్పుతోనే రావాలని పిలుపునిచ్చారు. వర్గీకరణ ముందుగా అమలు చేస్తా అన్న ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఎవరి మాటలకు తలొగ్గి ఎస్సీ వర్గీకరణ అమలు చేయడం లేదని ప్రశ్నించారు.ఆశలు, నిరాశలు చేసి ఉద్యోగులను భర్తీ చేస్తున్నారని మండిపడ్డారు. వర్గీకరణ అమలు చేయకుండా, ఉద్యోగాలు భర్తీ చేస్తుండని ఆవేదన వ్యక్తం చేశారు. వర్గీకరణను అడ్డుకుంటుంది కాంగ్రెస్‌లో ఉన్న మాలలేనన్నారు.ముల్లు అనంతరాములు, జి వెంకటస్వామి కుటుంబాలే వర్గీకరణ అడ్డుకుంటున్నాయని ఆరోపించారు.ఎస్సీ వర్గీకరణ చేస్తే అమలు చేస్తే రేవంత్‌రెడ్డిని పదవి నుండి తీసేస్తామని కాంగ్రెస్‌లోనే మాలలు బెదిరిస్తున్నారని చెప్పారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ సహాయ కార్యదర్శి ఇటుకల దేవేందర్ మాదిగ, ఎంఎస్‌పీ జిల్లా అధ్యక్షులు నల్ల చంద్రస్వామి మాదిగ, సీనియర్ నాయకులు సందేల శ్రీనివాస్ మాదిగ, మంద శంకర్‌మాదిగ, మీసాల గణేష్,దుబ్బ దానయ్య మాదిగ,బోయ లింగస్వామిమాదిగ, జేరిపోతుల కరుణాకర్‌మాదిగ, కొల్లూరి హరీష్‌మాదిగ,కోళ్ల జహంగీర్ మాదిగ,నాగారం అంజయ్య మాదిగ బండారు రవివర్ధన్‌మాదిగ,బట్టు రామచంద్రయ్య మాదిగ,బర్రె జహంగీర్, వేముల అశోక్,కనుకుంట్ల జయ,రేణుక, నరికడప మధు మాదిగ,సిర్పంగ సుభాష్ సిర్పంగ శివలింగం,గంధమల్ల మనోజ్‌మాదిగ, కొల్లూరిరాజు, దర్గాయి హరిప్రసాద్, బండారు శివశంకర్ మాదిగ,కనుకుంట్ల రమేష్ కోటి, మేడి కోటేశ్ పాల్గొన్నారు.